

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



విలేకరులు కావలెను
శ్రీచక్ర
మీ..
9848334101
8333000509
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్



సంపుటి 10 | సంచిక 120 | కర్నూలు | మంగళవారం 27 మే 2025
పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# నేటినుంచి టిడిపి మహానాడు




కడప,మే26 (శ్రీచక్ర) మాజీ సిఎం వైఎస్ జగన్ ఇలాఖాలో టిడిపి మహానాడుకు అంతా సిద్ధం అయ్యింది. గత ఐదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న టిడిపి, అధికారం వచ్చిన తరవాత జరుగుతున్న తొలి మహానాడు కావడంతో శ్రేణులు మంచి ఊపులో ఉన్నారు. వాతావరణం కూడా చల్లబడడం కలసివచ్చే అంశం.మహానాడు మే ఎండల్లో జరగడంతో ఉక్కపోతలు ఉండేవి. ముందే రుతుపవనాలు రావడంతో ఇప్పటికే వాతవారణం చల్లబడింది. దీంతో కడపలో ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేశారు. ఈనెల 27, 28,29 తేదీల్లో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహిస్తున్నది. అందుకు అవసరమైన ఏర్పాట్లకు ఆ పార్టీ శ్రీకారం పలికింది. తొలిరోజు జరిగే ప్రతినిధుల సభ జరుగనుంది. మహానాడు సమీపిస్తుండటంతో కడపలో పసుపు పండగ వాతావరణం నెలకొంది. నగరాన్ని పసుపుమయం చేసే

### భారీగా ఏర్పాట్లు చేసిన తమ్ముళ్లు
### పసుపుమయంగా మారిన కడప నగరం
### తరలివచ్చిన మంత్రులు...నాయకులు
### సభా ప్రాంగణంలో పారపట్టిన మంత్రి నిమ్మల
### సైకిల్ యాత్రగా బయలుదేరిన మంత్రి సవిత
### మూడ్రోజుల పండగ కోసం నేడ చంద్రబాబు రాక

ప్రయత్నాల్లో స్థానిక టీడీపీ నేతలు ఉన్నారు. ఇప్పటికే నగరంలోని ప్రధాన వీధులు, కూడళ్లతోపాటు పాత బైపాస్ రోడ్డు ప్రాంతాలను తోరణాలు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లతో అలంకరించారు. మహానాడు జరిగే ప్రాంగణం సమీప ప్రాంతాలన్నింటినీ హోర్డింగ్‌లతో నింపేశారు. అధికారం దక్కడంతో మహానాడును ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని టీడీపీ నిర్ణయించింది. తొలిరోజు ప్రతినిధుల సభతోపాటు రెండవ రోజు సాయంత్రం భారీ బహిరంగ సభ నిర్వహించనుండగా తదనుగుణ ఏర్పాట్లు చేస్తున్నారు. వారం రోజులకుపైగా ప్రాంగణంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతుండగా అవి తుదిదశకు చేరుకున్నాయి. మంగళవారం నుంచి జరగబోయే టీడీపీ మహానాడుకు మంత్రులు కడపకు బయలుదేరి వెళు తున్నారు. ఇప్పటికే చేరుకున్న మంత్రి నిమ్మల రామానాయుడు మహానాడు ప్రాంగణం వద్ద స్వయంగా పనులు చేపట్టారు. పార పట్టుకుని మట్టి పనులు చేసిన మంత్రి.. తాను ఒక కార్యకర్తనే అనే విషయాన్ని చాటుకున్నారు. వర్షం వల్ల మహానాడు ప్రాంగణంలోకి నీళ్లు చేరాయి. మహానాడు సభా ప్రాంగణ కమిటీ కన్వీనర్‌గా ఉన్న మంత్రి నిమ్మల.. ఈ విషయాన్ని గమనించి స్వయంగా పార పట్టి సభా ప్రాంగణంలో మట్టిని చదును చేశారు. మరోవైపు మంత్రి సవిత కూడా సైకిల్‌పై మహానాడుకు బయలుదేరారు. పార్టీ కార్యకర్తలతో కలిసి సైకిల్ తొక్కుతూ బయలుదేరారు మంత్రి. 44 మంది తెలుగు దేశం కార్యకర్తలతో పెనుకొండ నుంచి కడపకు సైకిల్‌పై ర్యాలీగా పయనమయ్యారు. సత్యసాయి జిల్లా పెనుగొండ పట్టణంలో మంత్రి సవిత ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పచ్చ జెండా ఊపి మంత్రి సవిత సైకిల్ యాత్రను ప్రారంభించారు. అనంతరం వైజంక్షన్ వరకు దాదాపు రెండు కిలో మీటర్ల మేర మంత్రి సైకిల్ తొక్కారు. మరోవైపు కడప జిల్లాలో మహానాడు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంత్రి నారా లోకేష్ మహానాడు వద్దకు రానున్నారు. అంతేకాకుండా ఇప్పటికే మంత్రులు, టీడీపీ నేతలు కడవకు టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లనున్నారు. నేటి నుంచి మూడు రోజుల మహానాడు జరుగనుంది. ఇందు కోసం భారీగా ఏర్పాట్లు- చేశారు. కడప జిల్లాలో తొలిసారి జరుగుతున్న మహానాడు కోసం నగరంలో భారీగా స్వాగత తోరణా లను ఏర్పాటు- చేశారు. ఉదయం ప్రతినిధుల నమోదుతో మహానాడు మొదలుకానుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపా దించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళిలో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. ఆరు సూత్రాల్లో మొదటి రెండు సూత్రాలపై మొదటిరోజు చర్చ జరుగనుంది.

## కడప మహానాడుకు సర్వం సిద్ధం

### జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభం
### తొలిరోజు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రసంగం

కడప,మే26 (శ్రీచక్ర) రాయలసీమ జిల్లాల నడిబొడ్డున కడప వేదికగా తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణకు సర్వం సిద్ధమైంది. మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదుతో పసుపు పండగ ప్రారంభమవుతుంది. అనంతరం ఫొటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాలు ప్రారంభించనున్నారు. ఉదయం 10.45 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు వేదికపైకి చేరుకుంటారు. చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనతరం 'మా తెలుగు తల్లికి' గీతాలాపనతో మహానాడు లాంఛనంగా ప్రారంభమవుతుంది. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం... కార్యకర్తలకు పెద్దపీట వేయడంతో పాటు పలు చరిత్రాత్మక నిర్ణయాలకు వేదికగా నిలవనుంది. తొలిరోజు 27న పార్టీ ప్రతినిధుల సభ, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు టీడీపీ మౌలిక సిద్ధాంతాలు, మంత్రి లోకేశ్ ప్రతిపాదించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియామవళి లో సవరణలపై ప్రధాన చర్చ జరగనుంది. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. ఆ తర్వాత పార్టీ కోసం పనిచేసి మృతిచెందిన కార్యకర్తలు, నేతలకు సంతాపం తెలియ జేస్తారు. తర్వాత ప్రధాన కార్యదర్శి నివేదిక సమర్పిస్తారు. 11.30 గంటలకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తారు. కోశాధికారి పార్టీ జమాఖర్చుల నివేదిక సమర్పిస్తారు. 11.50 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభోపన్యాసం చేస్తారు. అనంతరం టీడీపీ మౌలిక సిద్ధాంతాలపై చర్చించనున్నారు. స్వర్ణాంధ్ర సాధన, పార్టీ నిర్వహణ, మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ రూపొందించిన 6 సూత్రాల ఆవిష్కరణ, పార్టీ నియమావళిలో సవరణలపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. మండల స్థాయిలో మూడు విడతలు ఒకే పదవి చేసిన వారిని అంతకన్నా పెద్ద పదవికి పంపాలన్న నిర్ణయంతో పాటు పలు కీలక అంశాలపై చర్చ జరగనుంది. భోజన విరామం తర్వాత ఆరు సూత్రాల్లో మొదటిదైన 'కార్యకర్తే అధినేత' , రెండోదైన 'యువగళం'లో అంశంపై చర్చ జరుగుతుంది. మై టీడీపీ యాప్‌తో పాటు కార్యకర్తల సంక్షేమం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా చర్చిస్తారు.

## ఒకే ఎన్నికతో దేశానికి ఎంతో మేలు

### ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న పదేపదే ఎన్నికలు
### వన్ నేషన్-వన్ ఎలక్షన్ సెమినార్‌లో పవన్ కళ్యాణ్



చెన్నై,మే26 :(శ్రీచక్ర) ఒకేదేశం ఒకే ఎన్నిక అవసరమని, దేశ ప్రగతికి అది ఎంతగానో దోహద పడుతుందని జనసేనాని, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. తరచూ ఎన్నికల వల్ల అభివృద్ధి కుంటుపడడమే గాకుండా, భారీగా ప్రజాధనం వృధా అవుతోందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెన్నైలోని తిరువాన్మియూర్‌లో జరిగిన 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' అనే సెమినార్‌కు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సెమినార్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. తిరువల్లువర్, భారతియార్, ఎంజీఆర్ జీవించిన నేల తమిళనాడు.. తమిళనాడు సిద్ధుల భూమి. తమిళ దేవుడు మురుగన్ భూమి.. నేను తమిళనాడులో నివసించాను.. నేను చెన్నైలో పెరిగాను.. నేను తమిళనాడు వదిలి వెళ్ళిపోయినా, తమిళనాడు నన్ను వదిలి వెళ్ళలేదు అని అన్నారు. వేర్వేరు ఎన్నికలు నిర్వహించడం వల్ల భారత్ భారీ వ్యయాలను ఎదుర్కొంటోంది. ఎన్నికల కారణంగా, అధికారులు, పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నం కావాల్సి వస్తుంది. ఒకే దేశం, ఒకే ఎన్నికతో దేశం ప్రగతి పథంలో ప్రయాణిస్తుంది. ఒక దేశం, ఒక ఎన్నిక ఎన్నికల ఖర్చులను గణనీయంగా తగ్గించగలదని అన్నారు. ఒక దేశం, ఒక ఎన్నిక గురించి చాలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే అంశంపై ప్రతిపక్ష పార్టీలు డబుల్ గేమ్ ఆడుతున్నాయి. కరుణానిధి ఒకే దేశం, ఒకే ఎన్నికల వ్యవస్థను సమర్థించారు. కరుణానిధి జస్టిస్ ఫర్ ది హార్ట్‌లో ఒక దేశం, ఒక ఎన్నికల వ్యవస్థను సమర్థిస్తున్నట్లు- పేర్కొన్నారు. కరుణానిధి మద్దతు పగలగొడితే, అది మట్టి కుండ.. 'కోడలు పగలగొడితే బంగారు కుండ' అన్నట్లు-గా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలు గెలిస్తే, వారు ఈవీఎంలకు మద్దతుగా మాట్లాడతారు. ప్రతిపక్ష పార్టీలు ఓడిపోతే, ఈవీఎం ట్యాంపరింగ్ జరిగిందని గగ్గోలు పెడుతుంటారని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. తెలంగాణ మాజీ గవర్నర్, 'వన్ నేషన్-వన్ ఎలక్షన్ తమిళనాడు రాష్ట్ర కన్వీనర్ తమిళసై సౌందర రాజన్ నేతృత్వంలో ఈ సెమినార్ ఏర్పా-టైంది.

# సినిమా రంగం కోసం ప్రత్యేక విధానం



### త్వరలో సమగ్ర విధానంతో ముందుకు వస్తాం
### పరిశ్రమ అభివృద్ధి కోసం అనేక చర్యలు
### చిన్న థియేటర్లను రక్షించుకోవాల్సి ఉంది
### పరిశ్రమ పెద్దలతో చర్చించడానికి సిద్ధం
### మీడియా సమావేశంలోమంత్రి కందుల దుర్గేశ్

రాజమహేంద్రవరం,మే26(శ్రీచక్ర) : అగ్ర కథానాయకుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు'మూవీ విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ అనే అంశం ఎందుకు తెరపైకి తీసుకొచ్చారని ఏపీ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రశ్నించారు. 'మాకు ప్రభుత్వంతో సంబంధం లేదు. మా నిర్ణయాలు మేము తీసుకుంటాం' అంటున్న కొందరు, దానిని రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న వైసీపీ.. కొన్ని వాస్తవాలను గ్రహించాలన్నారు. ఏపీ ప్రభుత్వం సినిమా పరిశ్రమకు అన్ని విధాలా సహకరిస్తుంటే ఇలాంటి వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. సోమవారం ఆయన రాజమహేంద్రవరంలో విలేకరుల సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. 'సినిమాల విషయంలో పవన్ కళ్యాణ్ మాట్లాడింది స్పష్టమైంది. త్వరలో సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన కొత్త పాలసీ తీసుకురాబోతున్నాం. సినిమా ఇండస్ట్రీ వారితో చర్చించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. సినిమా పరిశ్రమకు ఏపీ ప్రభుత్వం ఎంతో సహకరిస్తోంది. ప్రస్తుతం సినిమా పరిశ్రమ, ఏపీ ప్రభుత్వం మధ్య నెలకొన్న పరిస్థితులపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. హరి హర వీరమల్లు' మూవీ విడుదల సమయంలోనే థియేటర్ల బంద్ విషయం ఎందుకు తెరపైకి వచ్చింది. ఆ టాపిక్ బయటకు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి నిర్ణయాన్ని తెలియజేయాల్సింది కదా! ఏడాదిగా ఏపీ ప్రభుత్వం ఏనాడైనా మీ సినిమాలకు ఇబ్బంది కలిగించిందా? సినీ నిర్మాతలు విడివిడిగా వచ్చి అడిగినా.. టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చాం. సమష్టిగా రండి. సినీ పరిశ్రమ సమస్యలు పరిష్కరించుకుందాం. అల్లు అరవింద్‌గారి వ్యాఖ్యలు సహేతుకంగా ఉన్నాయి. ప్రస్తుతానికి థియేటర్ల బంద్ లేదన్నారు కాబట్టి, సమస్య సమసిపోయినట్టేనని అనినారు. త్వరలో సమగ్ర విధానం తీసుకుని వస్తామని అన్నారు. భవిష్యత్తులో ఏ రకంగా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై కార్యాచరణ అవసరం. పరిశ్రమకు తొలి నుంచి గౌరవమిస్తూ, ఉమ్మడి రాష్ట్రంలోనూ ఇప్పుడూ చలన చిత్రాభివృద్ధి జరగాలని కృషి చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడుగారు. ఆ రోజుల్లోనే ఆయనకున్న పరిచయాల ద్వారా వివిధ కార్యక్రమాలను చేపట్టారు. ప్రతి సినిమా విడుదలకు సదరు నిర్మాతలు నా దగ్గరకు వచ్చి టికెట్ రేట్లు పెంచాలని కోరుతున్నారు. ఏ చిత్రం అయినా బడ్జెట్‌ను చూసి ధరలు పెంచమని అభ్యర్థిస్తున్నారు. మేము సంబంధిత శాఖతో మాట్లాడి చెబుతున్నాం. అందరూ ఓ విషయం అర్థం చేసుకోవాలి. పరిశ్రమకు సంబంధించిన అంశాలు సినిమాటోగ్రఫీ శాఖ పరిధిలో ఉన్నప్పటికీ థియేటర్లు, టికెట్ ధరల పెంపును హోంశాఖ ముఖ్య కార్యదర్శి చూస్తారు. సినిమా రంగానికి సహకారం అందించాలని డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్ చెబుతూనే ఉన్నారు. తగిన సూచనలు సైతం చేస్తున్నారు. వాటికి అనుగుణంగా టికెట్ ధరల పెంపు విషయంలో నిర్ణయం తీసుకుంటున్నాం.

## గోదావరిలో 8మంది యువకుల గల్లంతు

### శోకసంద్రంలో కుటుంబ సభ్యులు
### ఘటనపై చర్యలకు ఆదేశించిన మంత్రి వాసంశెట్టి

కోనసీమ,మే26 (శ్రీచక్ర) : కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమినిలంక వద్ద గోదావరిలో 8 మంది యువకులు గల్లంతయ్యారు. కె.గంగవరం మండలం శురుల్లంకలో శుభకార్యానికి వెళ్లిన యువకుల్లో 11 మంది స్నానం కోసం గోదావరి నదిలో దిగారు. లోతైన ప్రాంతం కావడంతో 8 మంది గల్లంతుకాగా.. ముగ్గురు సురక్షితంగా బయటకు వచ్చారు. గల్లంతైన వారిని కాకినాడ, రామచంద్రపురం, మండపేటకు చెందిన క్రాంతి, పాల్, సాయి, సతీష్, మహేశ్, రాజేశ్, రోహిత్, మహేశ్‌గా గుర్తించారు. ఓ పెళ్లికి హాజరు అయ్యి తిరిగి వెళు తుండగా.. గోదావరిలో సరదాగా గడపడానికి వెళ్లారు స్నేహితులు.. కె.గంగవరం మండలం శేరుల్లంక గ్రామంలో ఓ శుభకార్యానికి వచ్చిన కాకినాడ, రామచంద్రపురం, మండపేట గ్రామాలకు చెందిన స్నేహితులు.. సమీపంలో గోదావరిలో స్నానానికి దిగారు.. మొత్తం 11 మంది యువకులు గోదావరిలో స్నానానికి దిగగా.. వీరిలో ఎనిమిది మంది గల్లంతు అయ్యారు.. వీరిలో కాకినాడకు చెందిన నలుగురు శేరుల్లంకకు చెందిన మహేష్‌లు ఉన్నారు.. దీంతో ఆయా కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి.. స్థానికులు ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు, స్థానికుల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు..ఎనిమది మంది యువకులు గల్లంతైన ఘటనపై మంత్రి వాసంశెట్టి సుభాష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు .

## దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

### కేరళలో 400 దాటిని కేసుల సంఖ్య

న్యూఢిల్లీ,మే26(శ్రీచక్ర) దేశంలో మరోసారి కరోనావైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. అన్ని రాష్ట్రాలు కరోన పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ఢిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్‌తో బాధపడుతున్నారు. ఒక వారంలోనే 99 మంది దీని బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009గా ఉండగా.. కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో వైరస్ తీవ్రత కనిపిస్తోంది. తాజాగా బిహార్‌లో తొలి కేసు నమోదైంది. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీ-వల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపిన సంగతి తెలిసిందే.ఇటీవల ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు- చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి.

# సంపాదకీయం

## ప్రాంతీయ పార్టీల్లో పవర్ పంచాయతీలు

అధికారాన్ని చాలామంది ముళ్ళకిరీటంతో పోల్చుతుంటారు. కానీ కొంతమందికి ఆ అధికారాన్ని ఎలా వాడుకోవాలో తెలుసు. ఆ అధికారం ద్వారా ఏం చేయాలో కూడా తెలుసు. అందుకోసమే ఆ అధికారం కోసం ఏదైనా చేస్తారు.మనదేశంలో జాతీయ పార్టీల కంటే ఎక్కువగా ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. ప్రాంతీయ పార్టీలు జాతీయస్థాయి పార్టీలను సవాల్ చేస్తూ అధికారంలోకి వస్తున్నాయి. ఓ తమిళనాడులో డీఎంకే, తెలంగాణలో రెండుసార్లు భారత రాష్ట్ర సమితి, ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్సిపి, జార్ఖండ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పంజాబ్, బీహార్.. ఇలా చెప్పుకుంటూ పోతే జాబితా చాలా పెద్దది. ప్రాంతీయ పార్టీలు ప్రారంభంలో రాజకీయ మనుగడ కోసం ఇబ్బందిపడినప్పటికీ.. ఆ తర్వాత అధికారాన్ని సుస్థిరం చేసుకున్నాయి. ఏకంగా జాతీయ పార్టీలను సవాల్ చేసే స్థాయి దాకా ఎదిగిపోయాయి. సీట్ల పంపకం.. టికెట్ల పొత్తు.. ఇలా అనేక విషయాల్లోనూ ప్రాంతీయ పార్టీలు జాతీయ పార్టీల ముందు కాలర్ ఎగరేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇప్పుడు కేంద్రంలో ఎన్డీఏ అధికారంలో ఉన్నప్పటికీ.. కొన్ని ప్రాంతీయ పార్టీలు ఆ కూటమికి సపోర్ట్ చేస్తున్నాయి. అందువల్లే నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారుప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పవర్ పంచాయతీలు చాలానే చోటుచేసుకున్నాయి. ఇప్పుడే కొత్తగా షర్మిల తోనే మొదలు కాలేదు. ఇది కల్వకుంట్ల కవితతోనే ముగిసిపోదు.. మనదేశంలో ప్రాంతీయ పార్టీలలోనే పవర్ పాలిటిక్స్ ఎక్కువగా చోటుచేసుకున్నాయి. దీనికి బీజం సీనియర్ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్ర ప్రదేశ్ లో పడింది. నాడు ముఖ్యమంత్రిగా సీనియర్ ఎన్టీఆర్ ఉన్నప్పుడు అధికారం కోసం గొడవలు మొదలయ్యాయి. చివరికి సీనియర్ ఎన్టీఆర్ కు ఎటువంటి దుస్థితి ఎదురయిందో అందరికీ తెలుసు. చంద్రబాబు, లక్ష్మీపార్వతి మధ్య ఎలాంటి వివాదాలు చోటు చేసుకున్నాయి అప్పటి తరం వారికి బాగా తెలుసువైయస్సార్ కుటుంబంలో అధికారం కోసం ఇటీవల ఎన్నికల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం. నాడు జగన్మోహన్ రెడ్డి జైల్లో ఉన్నప్పుడు షర్మిల కాలికి బలపం కట్టుకుని పాదయాత్ర చేశారు. చివరికి పార్టీలో తన ప్రభను కోల్పోయేసరికి అన్నపై తిరుగుజెండాను ప్రదర్శిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి పార్టీ ఓడిపోవడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ.. అందులో ప్రధానమైనది వైయస్ షర్మిల అనడంలో ఎటువంటి సందేహం లేదు.ఇక ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబంలోనూ అధికారం కోసం చిచ్చు రేగినట్టు తెలుస్తోంది. కవిత పార్టీలోని విషయాలపై ప్రముఖంగా ప్రస్తావించినప్పటికీ.. ఆ విషయాలు బయటకు వచ్చిన తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇప్పటిదాకా లోగోట్టు బయటకు తెలియకుండా వ్యవహరించిన గులాబీ బాస్ కుటుంబం.. ఇప్పుడు ఒక్కసారిగా కట్టు తప్పింది. ఇప్పటికైతే కవిత మరో షర్మిల అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే ఈ రాజకీయ సంక్షోభాన్ని కెసిఆర్ ఎలా నివారిస్తారనేది చూడాలి.అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కు అమితమైన ప్రాధాన్యాన్ని కేసీఆర్ ఇచ్చారు. ఇది సహజంగానే కల్వకుంట్ల కవితకు నచ్చలేదట. పైగా రెండవ టర్మ్ చివరి రెండు సంవత్సరాలు సంతోష్ రావు ప్రభుత్వంలో అన్ని తానై నడిపించాడట. అది కల్వకుంట్ల కవితకు ఇబ్బందికరంగా పరిణమించిందట. ఒకానొక దశలో ఈ పరిణామాన్ని కేటీఆర్ కూడా తట్టుకోలేకపోయాడట. ఇక అప్పట్నుంచి కల్వకుంట్ల కవితలో ఆగ్రహం పెరిగిపోయిందట. చివరికి హరీష్ రావు కూడా ఫామ్ హౌస్ గేట్లు తెరుచుకోలేదట. ఇక ఇటీవల పార్లమెంట్ ఎన్నికల ముందు హరీష్ రావుతో బిజెపి పెద్దలు అప్రోచ్ అయ్యారట. దీంతో అప్రమత్తమైన కేసీఆర్ హరీష్ రావుకు టచ్ లోకి వెళ్ళాడట. వాస్తవానికి కల్వకుంట్ల కవిత అరెస్టు అయిన సందర్భంగా బిజెపి పెద్దలతో కేసిఆర్ టచ్ లోకి వెళ్తే.. అతని వ్యవహార శైలి గతంలో కాంగ్రెస్ పార్టీతో ఎలా ఉందో తెలుసుకున్న కమలం పెద్దలు వద్దనుకున్నారట.అటు కేటీఆర్.. ఇటు సంతోష్ రావు వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను మనసులో పెట్టుకున్న కవిత హరీష్ రావుకి టచ్లోకి వెళ్లారట. అయితే ఈ పరిణామాన్ని ఊహించిన కేసీఆర్ హరీష్ రావుకి వర్తమానం పంపారట. అందువల్లే ఆయన ఇటీవల ఫామ్ హౌస్ కి వెళ్లి చాలాసేపు చర్చించారట. అంతేకాదు ఇటీవల కేటీఆర్ కూడా హరీష్ రావును కలవడానికి ప్రధాన కారణం కూడా ఇదేనట. ఇక కవితకు బాల్క సుమన్ కు ఇచ్చిన ప్రాధాన్యం కూడా పార్టీలో ఇవ్వడం లేదట. ఇటీవల అమెరికాలో భారత రాష్ట్ర సమితి రజతోత్సవాలను నిర్వహించడానికి ఏర్పాట్లు మొదలుపెట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఏర్పాట్లును పర్యవేక్షించడానికి బాల్క సుమన్ కేటీఆర్ ప్రతినిధిగా అమెరికా వెళ్లిపోయాడు. అయితే అమెరికాకు వెళ్లిన కవితకు అక్కడి తెలుగు సంఘాలు.. అక్కడి భారత రాష్ట్ర సమితి నాయకులు ఆహ్వానం పలకలేదట. కనీసం పట్టించుకోలేదట.. అందువల్లే కవిత ఈ స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలుస్తోంది.మహారాష్ట్రలో శివసేన పార్టీలో ఠాక్రే కుటుంబ సభ్యుల మధ్య ఎలాంటి వివాదాలు జరుగుతు న్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ రెండు కుటుంబాల మధ్య ఏర్పడిన వివాదం అధికారాన్ని దూరం చేస్తోంది. రెండు కుటుంబాల మధ్య ఏర్పడిన విభేదాలను ఇతర పార్టీలు క్యాష్ చేసుకుంటున్నాయి.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సమాజ్వాది పార్టీలో అఖిలేష్ యాదవ్, శివపాల్ యాదవ్ మధ్య అధికారం కోసం ఒక యుద్ధమే సాగింది. .ఇక తమిళనాడులో కరుణానిధి కుటుంబంలో అధికారం కోసం గతంలో గొడవలు జరిగాయి. కరుణానిధి చనిపోయిన తర్వాత పార్టీ మీద స్టాలిన్ పూర్తిస్థాయిలో పట్టు పెంచుకున్నాడు. కనిమొళి, అలగిరి ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు. ఇప్పటికైతే స్టాలిన్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నప్ప టికీ.. భవిష్యత్తు కాలంల సంకేతాలు మాత్రం కనిపిస్తున్నాయి

## తుల్యభాగా నదిలో దూకి హైస్కూల్ విద్యాకమిటీ చైర్మెన్ మృతి



కాజులూరు, మే 26( శ్రీచక్ర)మండల పరిధిలోని గొల్లపాలెం జెడ్పీ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మెన్, మండల వర్తక సంఘం సభ్యుడు కొలిశెట్టి సత్యం (స్వామి 43) కరప మండలం గొర్రిపూడి వద్ద తుల్యభాగ నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటనకు సంభందించి పోలీసులు, స్థానికులు తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. స్వామి శనివారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో తన మోటారు బైక్ తో వెళ్లి బైక్, సెల్ ఫోన్, చెప్పులు రోడ్డుపై వదలి వంతెనపై నుంచి తుల్యభాగా నధిలో దూకేశాడు. ఆపై ఊపిరాడక కేకలు వేయటంతో సమీపంలోని కాలువ రేవులో బట్టలు ఉతుకుతున్న మహిళలు, స్థానికులు ఎవరో నీటిలో దూకినట్టు గమనించి బైక్, సెల్ ఫోన్ ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని స్వామికోసం వెతికేప్రయత్నం చేసారు. రాత్రి సమయం కావటంతో అతని ఆచూకీ దొరకలేదు. విషయం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కు తెలియడంతో జిల్లా కలెక్టర్ దృష్టిలో పెట్టి, మంత్రి అధికారులను ఆదేశించారు. దీంతో జిల్లా కలెక్టర్ సాన్ మోహన్ చొరవ తీసుకుని ఎన్ డీ ఆర్ ఎఫ్ బృందాలలతో వెతికించేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం పోలీసులు, రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో కాకినాడ రెస్క్యూటీమ్ వచ్చి హైస్పీడ్ బోట్లతో కాలువను జల్లెడ పట్టారు. దీంతో సాయంత్రం సమయంలో తణుకువాడ, గొర్రిపూడి గ్రామల సరిహద్దులో స్వామి మృతదేహం లభించింది. పోలీసులు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్వామి కి భార్య, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. స్వామి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడు స్వామి అందరితో అలవోకగా కలి? మెలిసి ఉండేవారు . పోలీసులు బాడీని పోస్ట్ మార్టం కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు కరప పోలీసులు, రాజకీయ నేతలు, తదితరులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గొల్లపాలెంలో వ్యాపారసంస్థలు స్వచ్ఛందంగా బంద్.



కాజులూరు, మే 26(శ్రీచక్ర)కాజులూరు మండలం గొల్లపాలెం, ఆర్యావటం తదితర గ్రామాలలో సోమవారం వ్యాపారసంస్థలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించాయి. గొల్లపాలెంకు చెందిన మండల వర్తక సంఘం సభ్యుడు కొలి శెట్టి సత్యం (పాలావు సెంటర్ స్వామి) శనివారం రాత్రి కరప మండలం గొర్రిపూడి వద్ద తుల్యభాగ నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆదివారం పోలీసులు, రెవిన్యూ అధికారుల ఆద్వర్యంలో కాకినాడ రిస్క్యూటీమ్ వచ్చి హైస్పీడ్ బోట్లతో కాలువను జల్లిడ పట్టి వెతకగా ఆదివారం సాయంత్రం తణుకువాడ, గొర్రిపూడి గ్రామల సరిహద్దులో స్వామి మృతదేహం లబించింది. పోలీసులు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా సోమవారం స్వామి పార్థివ శరీరం గ్రామానికి చేరుకుంది. కుటుం భ సభ్యులు మృతదేహనికి ఘనంగా అంత్యక్రియాలు నిర్వహించారు. వర్తక సంఘ నిర్వహణలో కీలకంగా వ్యవహరించే స్వామి అకాల మరణానికి సంతాపంగా వర్తక సంఘం బంద్ ప్రకటించింది. కాకినాడ, కోటిపల్లి రహదారిలోనూ, పలు ప్రదాన వీదులలోనూ ఉన్న దుఖానాలతోపాటు పలు వ్యాపార సంస్థలు, ప్రైవేటు కార్యాలయాలు తమ కార్యకలాపాలను మసివేసాయి.

## రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య ను కలిసిన మైనార్టీ బిసి నేత యాట్ల





కాజులూరు, మే 26( శ్రీచక్ర)జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ను మర్యాద పూర్వకంగా రామచంద్రపురం నియోజకవర్గం ఎం.బీ.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు కలిసారు. ఈమేరకు ఆయన హైదరాబాద్ బీ.సీ భవన్ లో కృష్ణయ్య ను కలిసి కేంద్ర ప్రభుత్వం కులగణన ప్రకటన చేయడంపై కృష్ణయ్య ఉద్యమ పోరాటాలు ఫలితమే అని అభివర్ణించారు.ఆయనకు ఈ సందర్భంగా యాట్ల ధన్యవాదాలు తెలిపారు.ఈసంర్భంగా యాట్ల మాట్లాడుతూ పార్లమెంట్ లో బీసీ బిల్లు, ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖా, బీసీ చట్టం, పూలే జయంతి రోజున ప్రభుత్వం శెలవు దినంగా ప్రకటించాలని,పలుఅంశాలు పై చర్చించారు.అనంతరం ఆయన ను దుశ్శాలువాతో సత్కరించారు.అలాగే మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి, సామాజిక విప్లవకారిణి, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలేకు అత్యంత ప్రతిష్టాత్మకమైన భారతరత్న ఇవ్వాలని వచ్చే పార్లమెంటు సమావేశాలలో ప్రతిపాదన చేయాలని కోరారు. అవసరమైతే ప్రైవేట్ బిల్లు పెట్టాలని ఆయనకు ఈసంధర్భంగా యాట్ల పలు వినతులుతో కూడిన వినతి పత్రం అందజేశారు.యాట్ల చూపించి కోరిన పై విషయాలకు కృష్ణయ్య స్పందించి తప్పకుండా పార్లమెంట్ లో చర్చిస్తానని తెలిపారని యాట్ల నాగేంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీలా వెంకటేష్, వై. భార్గవ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన వర్గాల అభివృద్ధికి ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్



గిరిజన వర్గాల సామాజిక -ఆర్థిక పరిస్థితలను మెరుగుపరచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ పథకం ద్వారా దేశంలోని 549 జిల్లాల్లోని 63,843 గిరిజన గ్రామాలను మార్చడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.. 500 లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన, కనీసం 50% గిరిజన నివాసితులు కలిగిన జిల్లాల్లోని గ్రామాలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యం అన్నారు.. వ్యక్తిగత మరియు కమ్యూనిటీ స్థాయిలో హౌసింగ్, రోడ్లు, ఎల్పిజి తదితర మౌలిక వసతుల కల్పన, వైద్య ఆరోగ్యము, పోషకాహారము,విద్య, శిక్షణ, విద్యుదీకరణ, కనెక్టివిటీ, ఆర్థిక సాధికారత లక్ష్యాలతో 17 శాఖల ద్వారా ఈ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కర్నూలు జిల్లా లో 07 గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మంత్రాలయం మండలం లోని పరమాన్ దొడ్డి, నెరణికి, హ్వాళగుంద మండలం లోని హ్వాళగుంద, కోగిలతోట, మద్దికెర మండలం లోని పెరవలి, మద్దికెర (తూర్పు), హంపా గ్రామాలను ఈ పథకం కింద అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.

## మనిషి జీవితంలో యోగా భాగం కావాలి: జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య






కర్నూలు స్పోర్ట్స్, మే 26 (శ్రీచక్ర) : మనిషి జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, యోగా చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య పేర్కొన్నారు. సోమవారం ఉదయం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు మండలం సోమయాజులపల్లి గ్రామం బ్రహ్మ కుమారి మ్యూజియంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న విశాఖపట్నం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. జిల్లాలో జూన్ 21వ తేదీ వరకు నెల రోజుల పాటు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో యోగా కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా స్థాయిలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. మండల స్థాయిలో యోగా పోటీలకు సంబంధించి అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి పోటీల్లో పాల్గొనేలా అవకాశం కల్పించాలని జేసీ అధికారులను ఆదేశించారు. ప్రజలందరినీ యోగ కార్యక్రమంలో భాగస్వామ్యులను చేస్తూ చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. అనంతరం యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్, జిల్లా పర్యాటక శాఖ అధికారి విజయ, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, ఎంపిడిఓ, తహసీల్దార్, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, బ్రహ్మ కుమారీలు, యోగభ్యాసకులు, అధికారులు పాల్గొన్నారు.

## పెరిగి పోతున్న సైబర్ నేరాలు

### కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్ కు ఫిర్యాదు



కర్నూలు, మే 26(శ్రీచక్ర): ఈజీ మనకి అలవాటు పడిన యువత సాంకేతిక నైపుణ్యం కలిగిన యువకులు కంప్యూటర్ సిస్టమ్స్, నెట్ వర్క్ లు ఇతర సాంకేతిక వ్యవస్థలో నీ లోపాలను కనుక్కొని లేదా సరిదిద్దడం ద్వారా వాటిని నియంత్రించగలరని, వారు చట్టబద్ధమైన లేదా చట్ట విరుద్ధమైన మార్గాల ద్వారా ఈ నైపుణ్యాలను ఉపయోగించుకుంటున్నార నీ సీనియర్ జర్నలిస్టులు మీసాల రామస్వామి, వారణాసి ప్రసాద్, వలి, సురేష్, రాజు రవీలు తెలిపారు. సోమవారం కర్నూలు నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కర్నూలు డి.ఎస్.పి బాబు ప్రసాద్ కలసి వారణాసి ప్రసాద్ భూమి ది ఎర్త్ మాస పత్రిక ను హ్యాక్ చేసినట్లు అనుమానం రావడంతో వినతి పత్రం అందజేశారు.

## క్రీడాభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం : మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు స్పోర్ట్స్, మే 26 (శ్రీచక్ర) : క్రీడాభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. ఉమ్మడి జిల్లా టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కిడ్స్ వరల్డ్ లోని కొనిజేటి రోశయ్య హాల్లో సోమవారం జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలకు ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్ పాల్గొని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు టైక్వాండో క్రీడా అని, ప్రత్యర్థుల నుండి కాపాడుకునేందుకు ఈ యొక్క విద్య దోహదపడుతుందన్నారు. దేశాన్ని కాపాడే శక్తి భావి భారత పౌరుల్లో ఉందని అటువంటి వారు ఇలాంటి విద్యను నేర్చుకొని భారత ఖ్యాతిని విస్తరింపాలని తెలిపారు. విద్యతో పాటు క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడల నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. అనంతరం క్రీడాకారుల ఫైట్ ను టి జి వెంకటేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది శ్రీధర్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసులు, కర్నూలు టైక్వాండో జిల్లా అధ్యక్షుడు లింగేశ్వరుడు, ఇంచార్జ్ సతీష్ కుమార్, నంద్యాల ఇంచార్జ్ అబ్దుల్ మాజిత్, టైక్వాండో మాస్టర్స్ వీరేష్ బాబు, శివకుమార్, పరమేశ్వర్, హరిబాబు పాల్గొన్నారు.



# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 101 ఫిర్యాదులు**

**కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్**



కర్నూలు, 26(శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్ చెందిన శిరీష, భాను రాథోడ్ లు రూ.3 లక్షలు తీసుకొని నకిలీ ఆఫర్ లెటర్ ఇచ్చి మోసం చేశారని కర్నూలు గణేష్ నగర్ చెందిన జమున ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగంట్ లేదా రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన సురేష్ రూ . 6 లక్షలు తీసుకొని మోసం చేశాని ఇంతవరకు జాబ్ ఇప్పించలేదు, డబ్బులు తిరిగి ఇవ్వలేదని కర్నూలు , బాలాజీ నగర్ కు చెందిన నివేదిత ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు నా వివరాలు సేకరించి నా పేరు మీదుగా అసభ్య పదజాలంతో ఉత్తరాలు( ఫేక్ లెటర్స్ ) పంపుతున్నారని, వివిధ అడ్రస్సుల పేర్లతో ఉత్తరాలను రిజిస్టర్ పోస్ట్ కూడా చేస్తున్నారని గుర్తుతెలియని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కర్నూల్ , మద్దూర్ నగర్ కి చెందిన నగేష్ ఫిర్యాదు చేశారు. మా పై ఉన్న కేసులు కొట్టి వేసినా కూడా, పొలాలను వ్యవసాయం చేసుకొనివ్వకుండా అడ్డుపడుతున్నారని , కొంతమంది వ్యక్తులు వచ్చి దుర్భాషలాడుతూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామంలోకి రానివ్వడం లేదని మంత్రాలయం మండలం, తిమ్మాపురం గ్రామానికి చెందిన సుధాకర్, సుదర్శన్ , నర్సప్పలు ఫిర్యాదు చేశారు. నాకు ఒకటే కుమారుడు. మద్యం సేవించేందుకు ప్రతి రోజూ డబ్బులు ఇవ్వాలని తల్లి అని చూడకుండా ఇష్టం వచ్చినట్లు కొట్టి, ఇంట్లో ఉన్న వస్తువులు పగలగొట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూల్ పాతబస్తీకి చెందిన విజయలక్ష్మి ఫిర్యాదు చేశారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూల్ డిఎస్పి తో పాటు డి సి ఆర్ బి సిఐ గుణ శేఖర్ బాబు , స్పెషల్ బ్రాంచ్ సిఐలు కేశవరెడ్డి, తేజ మూర్తి ఉన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి**

**21వ వార్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**




కల్లూరు, మే 26(శ్రీచక్ర): నగర పరిధిలో నూతన కాలనీలు అధికంగా ఉండే కల్లూరు వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి అన్నారు. సోమవారం 21వ వార్డు ఎన్జీవో కాలనీ, ఎఫ్‌సిఐ కాలనీ–2 నందు రూ.48.32 లక్షలతో సిసి రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కల్లూరు 16 వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు అడిగిన వెంటనే రూ.50 కోట్లు కేటాయించి, కర్నూలుపై తనకున్న ప్రేమను ముఖ్యమంత్రి చంద్రబాబు చూపారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కల్లూరు వార్డుల్లో మౌలిక వసతుల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కమిషనర్ మాట్లాడుతూ నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన ప్రత్యేక దృష్టి సారించామని, ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామని వెల్లడించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా, నిర్దిష్ట గడువులోగా పూర్తి అయ్యేలా పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు కమిషనర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈ నరేష్, ఏఈ భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోపు సమస్యలు పరిష్కారించాలి

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

కర్నూలు, మే 26(శ్రీచక్ర): ప్రజా సమస్యలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించి, అర్జీదారుల మెప్పు పొందే విధంగా అధికారులు పనిచేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. ప్రతి ఫిర్యాదుకు చట్ట పరిధిలో పరిష్కారం లభించేలా అవసరమైన చర్యలు జాప్యం చేయకుండా తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 21 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, పాల్గొన్నారు.



# జిల్లాను టి బి రహిత జిల్లా గా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**




కర్నూలు మే 26 (శ్రీచక్ర): జిల్లాలో "టిబి ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి,జిల్లాను టి బి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో "టి.బి. ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో టిబి ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం జూన్ 2వ తారీఖున ప్రారంభమవుతుందన్నారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ టీబీ స్క్రీనింగ్ లో భాగంగా జిల్లా లోని హై రిస్క్ ప్రజలను గుర్తించి వీరందరికి వ్యాధి లక్షణాలు ఉంటే ఔంయి టెస్ట్ చేయడం లేకుంటే చీ–ఖీజీఎ ఎవబబి చేయడం జరుగుతుందని, క్షయ వ్యాధి బయటపడినచో చికిత్సను ప్రారంబింపచేయడం జరుగుతుందని తెలిపారు.. హై రిస్క్ పాపులేషన్ను 7 బాగాలుగా విభజించడం జరిగిందన, 60 సంవత్సరాలకు పైన ఉన్న వ్యక్తులు, మధుమేహం, హైపర్ టెన్షన్, క్యాన్సర్, గతంలో ఐదు సంవత్సరాలకు ముందు టీబీ చికిత్సను తీసుకున్నవారు, పొగ త్రాగు వారు, మద్యం సేవించువారు, గనులలో పని చేయువారు, పరిశ్రమలలో పనిచేయువారు, కారాగారాలలో ఉన్నవారు, నిరాశ్రయులు, అనాధ శరణాలయాలలో ఉండువారు, ఇలాంటి చోట ఉన్న వారందరికి ఈ కార్యక్రమంలో భాగంగా టిబి వ్యాధికి సంబంధించిన పది లక్షణాలను పరీక్షించడం జరుగుతుందన్నారు. నిక్షయ్ మిత్ర, ఏజీని–ఃష్ట్రజీణతిటజీతీతిలలో టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహారాన్ని అందించుటకు దాతలు – అందరు జిల్లా మరియు మండల అధికారులను, పారిశ్రామికవేత్తలను, ఎన్జీవోలను, కార్పొరేట్ సంఘాలను, ఎన్నికైన నాయకులు మరియు సమాజంలోని ఇతర వ్యక్తిగత దాతలు నిక్షయ్ మిత్రాలుగా నమోదు చేసుకొని స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నిక్షయ్ మిత్ర ప్రతి టిబి వ్యాధిగ్రస్తునికి పోషకాహారాన్ని అందే విధంగా బాధ్యత తీసుకొని టీబీ వ్యాధి అంతం కొరకు వారి సహాయం అందించాలని కలెక్టర్ అన్నారు.స్థానిక నాయకులు, స్వయం సహాయక బృందాలు, ఆరోగ్య కమిటీలు మరియు పట్టణ/గ్రామీణ సంస్థలలో ఃః అవగాహన సెషన్లను నిర్వహించడం ద్వారా సమాజంలో అవగాహన కల్పించాలని. పారిశ్రామికవేత్తలను, ఎన్జీవోలను, కార్పొరేట్ సంఘాలను, ఎన్నికైన నాయకులు మరియు సమాజంలోని ఇతర వ్యక్తిగత దాతలు నిక్షయ్ మిత్రాలుగా నమోదు చేసుకొని ఃః రోగులు మరియు వారి కుటుంబాలను దత్తత తీసుకోవడానికి మరియు అదనపు పోషక మరియు నైతిక మద్దతును టిబి వ్యాధిగ్రస్తులకు అందించవలసిందిగా కలెక్టర్ తెలియజేశారు. ఇంటెన్సిఫైడ్ ఃః ప్రచారానికి, పంచాయతీ రాజ్, ఖఆ–ఆఖీఆం, ఖఆ–ఓఇఖఓం వంటి అన్ని ఇతర విభాగ అధికారులు ఈ జాతీయ ప్రాధాన్యత చొరవలో చురుకుగా పాల్గొని మరియు సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ శాంతి కళ, జిల్లా మలేరియా అధికారి శ్రీ నూకరాజు, ఆఔఓూ డాక్టర్ జి. మల్లికార్జున రెడ్డి, జిల్లా టిబి సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలి

**ఒక్క అర్జీ కూడా గడువు దాటకూడదు**

**లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడకపోతే చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, మే 26 (శ్రీచక్ర): పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలని, ఒక్క అర్జీ కూడా పరిష్కారంలో గడువు దాటకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలని, బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదని చెప్పినప్పటికీ కూడా సర్వే శాఖలో 2 ఫిర్యాదులు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్ళాయని, సంబంధిత సర్వేయర్లను సస్పెండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కి సూచించారు. అదే విధంగా ఏడి, సర్వే కి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, చూడకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.. కృష్ణగిరి తహసిల్దార్ లాగిన్ లో 11 రోజుల నుండి ఒక అర్జీ, కర్నూలు అర్బన్ తహసిల్దార్ లాగిన్ లో 7 రోజుల నుండి 2 అర్జీలు, మండల సర్వేయర్ లాగిన్ లో 9 రోజుల నుండి ఒక అర్జీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, కర్నూలు వద్ద ఒక అర్జీ 7 రోజుల నుండి, ఒక అర్జీ 8 రోజుల నుండి, రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ డిస్టిక్ కోఆర్డినేటర్ లాగిన్ లో 2 అర్జీలు 7 రోజుల నుండి, మున్సిపల్ కమిషనర్, ఎమ్మిగనూరు లాగిన్ లో ఒక అర్జీ 7 రోజుల నుండి, సాంఘిక సంక్షేమ శాఖ లాగిన్ లో ఒక అర్జీ 7 రోజుల నుండి, జియం పరిశ్రమల శాఖ వద్ద ఒక అర్జీ 7 రోజుల నుండి చూడకుండా ఉన్నాయన్నారు.. అధికారులు వారం రోజులు అర్జీలను చూడకుండా ఉంటే, వారికి మెమోలు జారీ చేయాలని, తదుపరి డిసిప్లనరీ యాక్షన్ తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు. అర్జీలు చూడకుండా ఉన్న శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించి, తగిన చర్యలు తీసుకోకవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 21, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 8, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి వద్ద 2, డి ఎం హెచ్ ఓ, వ్యవసాయ శాఖ, నగరపాలక సంస్థ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా మండలాలలో ట్రైనర్ల రిజిస్ట్రేషన్ల ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా జూన్ 21 వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి కార్యక్రమాల నిర్వహణకు వేదికలను గుర్తించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు..×ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కొన్ని వినతులు"ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్(ంమోఈ) జిల్లా అధ్యక్షుడు సోమన్న, నగర అధ్యక్షులు సి.అశోక్, జిల్లా సెక్రటరీ షబ్బీర్ బాషా, మరియు సభ్యులు జిల్లా కేంద్రంలో బీసీ, ఎస్సీ, కులాల కు సంబంధించిన విద్యార్థులు ఎక్కువమంది చదువుకొంటున్నారు. కావున వారి వసతుల కొరకు అదనపు హాస్టల్ లను పునర్ ప్రారంభించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం" ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, మరియు సంఘ సభ్యులు, పత్తి పండించే రైతులు, ఎరువుల షాపుకు వెళ్లి వారికి అవసరమైన మందులను కొనుగోలు చేయగా వాటితో పాటు అదనంగా కొన్ని ఫర్టిలైజర్స్ ను కొనుగోలు చేయాలని రైతులపై ఒత్తిడి తీసుకువస్తున్నారని, రైతు అడిగిన మందులు మాత్రమే కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించి మాకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రిచ్మండ్ విలాస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్" ప్రెసిడెంట్ పి.ధర్మరాజు, వైస్ ప్రెసిడెంట్ ం.చెంగయ్య కుమార్, సెక్రెటరీ ఆ.సుకుమార్, ట్రెజరర్ ఐ.అనిల్ కుమార్, తదితరులు నగరంలోని రేడియో స్టేషన్ కు ఎదురుగా ఉన్న ఎల్ వెంకయ్య నగర్ లో దాదాపుగా 600 కుటుంబాలు నివాసం ఉంటున్నారు.ఈ కాలనీలో రోడ్లు సరిగా లేవని, రేడియో స్టేషన్ నుండి కాలనీ వరకు ఉన్న రోడ్డు గుంతలతో కూడుకొని ఉన్నదని కావున రోడ్ల వేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు, రైతు కూలీలు అప్రమత్తంగా ఉండాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ వెల్లడి,

ఎమ్మిగనూర్,మే,26 (శ్రీ చక్ర):– ఆంధ్రప్రదేశ్ కు ముందస్తు నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాయలసీమలోని కర్నూలు జిల్లాకు భారీ వర్షాలు కురుస్తున్నాయన్న విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారుల సమాచారం మేరకు కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు,ఆదోని, మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో సోమవారం తెల్లవారుజామున నుండే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అతి భారీ వర్షాలు కారణంగా రైతులు, రైతు కూలీలు, గొర్రెల కాపరులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ప్రతి ఒక్కరైతు కూలీలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు మహిళలు అత్యవసరమైతే తప్ప ఎవరు కూడా రెండు,మూడు రోజులు బయటకు వెళ్లకూడదని సూచించారు. పూర్తిగా మట్టి మిద్దెలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా నివసించాలని కోరారు. పూర్తిగా దెబ్బతిన్న, అసంపూర్తిగా ఉన్న ఇంటి గృహ నిర్మాణాలలో నివాసం ఉండకూడదని సురక్షిత ప్రాంతాల్లో నివసిస్తున్న వారి దగ్గరకు వెళ్లి నివసించాలని కోరారు. తక్కువ మట్టికొలతల ప్రాంతాల్లో నివసించే వారు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని సూచించారు. ఆదోని సబ్ డివిజన్లో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉండాలని రెవెన్యూ అధికారులను, పంచాయతీ అధికారులను ఆదేశించారు.ఈదురు గాలులు, ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముండటంతో ప్రజలు బహిరంగ ప్రదేశాలలో, చెట్ల కింద, విద్యుత్ పోల్స్, టవర్స్, మట్టి మిద్దెల కింద ఉండకుండా ఎప్పటికప్పుడు సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలని గ్రామీణ ప్రాంత మండల ప్రజలకు సూచించారు. విద్యుత్ తీగలు జారిపోవడం, మట్టి మిద్దెలు కూలిపోవడం వంటి ప్రమాదాలు సంభవించవచ్చునని, సంబంధిత అధికారులు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల కోసం ప్రత్యేకంగా డివిజన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా 8333989012 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

# నిర్దేశిత గడువులోపు సమస్యలు పరిష్కారించాలి

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

కర్నూలు, మే 26(శ్రీచక్ర): ప్రజా సమస్యలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించి, అర్జీదారుల మెప్పు పొందే విధంగా అధికారులు పనిచేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సూచించారు. ప్రతి ఫిర్యాదుకు చట్ట పరిధిలో పరిష్కారం లభించేలా అవసరమైన చర్యలు జాప్యం చేయకుండా తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 21 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.




శ్రీచక్ర SREECHAKRA TELUGU DAILY

మంగళవారం 27 మే 2025

# కరాటే పోటిల్లో రాష్ట్ర స్థాయిలో ముప్పవరపు.వెంకట లాస్య...,

**సీనియర్ జర్నలిస్ట్ ఎమ్.లీలామోహన్ మనుమరాలు వెంకట లాస్య..., ముప్పవరపు వెంకట లాస్య కు మరెన్నో అభినందనలు..,**






కోట మే 26 (శ్రీ చక్ర) : గుంటూరు జిల్లా తెనాలి పట్టణం లోని ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం రాష్ట్రస్థాయి కరాటే పోటీలను విక్టోరియా షార్ట్కట్ కరాటే అసోసియేషన్ డూ ఇండియా వారు నిర్వహించారు. ఫస్ట్ ఇన్విటేషనల్ ఇంటర్ స్టేట్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2025 కార్యక్రమంలో భాగంగా కోట మండలం చెందోడు గ్రామంలోని శ్రీ విద్యా వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ఐదో తరగతి విద్యను అభ్యసించబోతున్న ముప్పవరపు.వెంకట లాస్య ఈ కరాటే పోటీలలో " కట " ఈవెంట్ నందు పాల్గొని ఆంధ్రప్రదేశ్ స్థాయిలో మూడో ర్యాంకు సాధించింది. దీనికిగాను నిర్వాహకులు మంగళగిరి .ఎస్.పి (ఆక్టోపస్ ఏపీ )బల్లి.రవిచంద్ర గారి చేతుల మీదగా మూడవ అవార్డును అందుకుంది.వీరి చేతుల మీదగా ఎమ్.వెంకట లాస్య ప్రశంసా పత్రం,మెడల్ ను అందజేశారు. ముప్పవరపు వెంకట లాస్య కోట మండలం చెందోడు గ్రామంలోని శ్రీ విద్యా వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు విద్యను అభ్యసిస్తూ మాస్టర్ హరిబాబు పర్యవేక్షణలో శిక్షణ పొందుతూ ఎల్లో ఆరంజ్ గ్రీన్ బెల్ట్ లను సాధించింది. వీరి పర్యవేక్షణలోనే ఆదివారం తెనాలిలో నిర్వహించిన కరాటే పోటీలలో మూడో స్థానం దక్కించుకొని నిర్వాహకులు ఎల్ మల్లిఖార్జున గౌడ్ ,నాగరాజు బట్టు కరాటి మాస్టర్ హరిబాబు,శ్రీ విద్యా వికాస్ పాఠశాల యాజమాన్యం అభినందనలు అందుకుంది.

# పిజిఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి: జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం మే 26( శ్రీ చక్ర)పిజిఆర్ యస్ అర్జీలకు నిర్ణీత సమయంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారుసోమవారం జిల్లా కలెక్టరేటు పిజిఆర్ యస్ సమావేశం మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలు పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలు పరిశీలించి నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.కొన్ని ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో ఫిర్యాదుదారునికి ఇంటికి వెళ్ళి స్వయంగా పరిశీలించి పరిష్కారం చూపించినట్లు పిజిఆర్ యస్ కార్యక్రమంపై ప్రజలకు నమ్మకం, అధికారులపై గౌరవం కలుగుతుందని అన్నారు. పిజిఆర్ యస్ ద్వారా వచ్చిన అర్జీలను సమర్థవంతంగా పరిష్కరించి నట్లయితే అదే ఫిర్యాదు మరల పిజిఆర్ యస్ కార్యక్రమంలో రాదని సంబంధిత అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.×ఈ రోజు పిజిఆర్ యస్ కార్యక్రమం ద్వారా 192 అర్జీలు అందాయి, వాటిలో కొన్ని ఇలా ఉన్నాయి×.×గణపవరం మండలం× కొమర్రు గ్రామ నివాసి. సత్తి సత్యనారాయణ రెడ్డి.ఇంటి ప్రక్కన చర్చి





నుండి లౌడు స్పీకర్లు వలన చాలా ఇబ్బందులు కలుగు తున్నాయి. నా భార్యకు గుండె జబ్బు, నాకు షుగరు, బిపిలు ఉన్నాయి విచారించి సమస్యను పరిష్కారం చూపాలని కోరారు.×తాడేపల్లిగూడెం మండలం× బంగారుగూడెం గ్రామ నివాసి. సి.హెచ్. వెంకటేశ్వర రావు. నాకు నాలుగు వేలు పెన్షన్ వస్తుంది. నాకు పక్షవాతం వచ్చి మంచాన పడ్డాను. సదరన్ ద్వారా సర్టిఫికెటు జారీచేసి పెన్షన్ సొమ్ము పెంచాలని కోరారు. ×పోడూరు మండలం× గుమ్ములూరు గ్రామ నివాసి. పెరిచర్ల రామకృష్ణం రాజు. మా స్థలంలో వ్యవసాయ మార్కెట్టు కమిటీ వారు రహదారి వేసినారు.నాకు నష్టపరిహారం ఇప్పించగలరని కోరాపత్రికా ప్రకటన. అత్తిలి మండలం× కంచుమర్రు గ్రామ నివాసి. మల్లిడి తులసీదాసు రెడ్డి. ఆన్లైన్లో నా భూమి 15 సెంట్లు భూమి తక్కువ చూపెడుతుంది.సర్వే చేసి సరిహద్దు నిర్ణయించి 15 సెంట్లు భూమి తిరిగి వచ్చేలా చూడగలరు.×పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామ నివాసి. హోతా శ్రీరామచంద్ర మూర్తి. మా గ్రామ రామాలయంలో అర్చకులుగా 25 ఏళ్ళుగా పనిచేస్తున్నాను.దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా జీతం వచ్చేలా సిఫార్సు చెయ్యగలరని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ కాపాడండి కార్మికులను రక్షించండి

## -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. వాసుదేవరావు

భీమవరం.మే 26(,శ్రీ చక్ర) "స్టీల్ ప్లాంట్ కాపాడండి కార్మికులను రక్షించండి'' ప్రజా సంఘాల డిమాండ్ విశాఖ స్టీల్ ప్లాంట్ లో అన్యాయంగా తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు స్టీల్ ప్లాంట్ యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారము నాడు విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడండి కార్మికుల రక్షించండి అని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేసి అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లో స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ గారికి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవరావు మాట్లాడారు ప్రభుత్వ పరిశ్రమ స్టీల్ ప్లాంట్ కు సొంత ఐరన్ గనులు కేటాయించకపోవడం దారుణం అన్నారు అనేకమంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటికరణ చేసే విధానాలు కేంద్ర ప్రభుత్వం స్పీడ్ పెంచిందని రాష్ట్రంలో ఉన్న కూటం ప్రభుత్వం




అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు అనేక సంవత్సరాలుగా సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులను అన్యాయంగా తొలగించడం దారుణం అన్నారు వెంటనే తొలగించిన కార్మికులందరినీ విధుల్లో తీసుకోవాలని డిమాండ్ చేశారు లాభాల్లో వస్తున్న పరిశ్రమలు ఎందుకు ప్రైవేటీకరణ చేయాలని ప్రశ్నించారు రాష్ట్రంలో ఉన్న కూటం ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ను కాపాడుకునే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ప్రజల ముందు దోషిగా నిలబడవలసిన అవసరం ఏర్పడుతుందని అలాంటి పరిస్థితి తెచ్చుకోవద్దని హితవు పలికారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెక్కంచెట్టి సత్యనారాయణ మాట్లాడారు మోడీ యోగ కోసం విశాఖ వస్తున్నారని కానీ పరిశ్రమను కాపాడే ప్రయత్నం ఎందుకు చేయట్లేదు అని విమర్శించారు పరిశ్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ వెనుకబడిన వర్గాలకు ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమ మూసివేయటం దారుణం అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే విధానాలు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇంజెటి శ్రీనివాసరావు ఎం ఆంజనేయులు పి పి ఎస్ నాయకులు ఎం వైకుంఠరావు రైతు సంఘం నాయకులు సెలవు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ కు అభినందనలు



రామచంద్రపురం, మే 26(శ్రీచక్ర)ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పక్షాన నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ కె రాజేశ్వర రాజు కి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ మాధవరపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగులంతా రామచంద్రపురం పురపాలక సంఘం అభివృద్ధికి తీసుకునే నిర్ణయాలకు మీ వంతు సహకారం అందించి రాష్ట్రంలోనే రామచంద్రపురం మున్సిపాలిటీ మొదటి స్థానంలో వచ్చే విధంగా తీర్చిదిద్దడానికి తోడ్పాటు అందించాలని కోరారు. సంఘ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై విశాల హృదయంతో ఆలోచించి వారి సమస్యలను పరిష్కరించడానికి అవసరమైతే జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులతో కలసి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రామచంద్రపురం యూనిట్ అధ్యక్షులు సిహెచ్ సూర్యారావు, కార్యదర్శి కారుపర్తి శ్రీనివాస్, నాలుగవ తరగతి అసోసియేషన్ అధ్యక్షుడు పడాల ప్రసాద్, కార్యదర్శి లోకేష్, తోటలకూర శ్రీనివాస్ ,నాగేశ్వరావు, త్రిమూర్తులు ,జేఏసీ నాయకులు మరియు టౌన్ జనసేన నాయకులు గొల్లపల్లి కృష్ణ, మున్సిపల్ ఆఫీస్ ఉద్యోగులు మొదలగు వారు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలు అమలు కోరుతూ జూన్ 2న తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

## -సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు




భీమవరం,మే 25: శ్రీ చక్ర.అర్హులైన పేదలకు గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ సూపర్ సిక్స్ హామీలు అమలు కోరుతూ సీపీఐ రాష్ట్ర వ్యాపిత పిలుపుమేరకు జూన్ 2 న తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు విజయవంతం చేయాలని సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపునిచ్చారు. సోమవారం భీమవరం సిపిఐ జిల్లా కార్యాలయంలో ధర్నా గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ ఇప్పటికే ఇళ్ళు లేని నిరుపేదలతో ఇండ్ల స్థలాల కోసం కలెక్టరేట్ లోనూ, సచివాలయాల్లో దరఖాస్తులు పేదలు వ్యక్తిగత అర్జీలు సమర్పించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు ఇళ్ల స్థలాలతో పాటు, ఇంటి నిర్మాణ వ్యయం పెరిగిన కారణంగా రూ.5 ఐదు లక్షలు ఇవ్వాలని గత ఎనిమిది నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించామని ప్రభుత్వం స్పందించి జి.ఓ.నెం.23 విడుదల చేసి చేతులు దులుపుకుందని కోనాల విమర్శించారు. ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందారని ఆయన విమర్శించారు. జూన్ 2వ తేదీన ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసిన లబ్దిదారులతో నిర్వహించే ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున అర్జీదారులు పాల్గొని జయప్రదం చేయాలని కోనాల విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.వి.ఆనంద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాసరావు, నాగిడి శాంతమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్ ను విమర్శించే స్థాయి 'పిల్లి 'కు లేదు

**నిరాధారమైన ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు. తెలుగు దేశం పార్టీ నాయకులు ధ్వజం.**

రామచంద్రపురం, మే 26(శ్రీచక్ర)రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పై స్థాయి మరచి విమర్శలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంకే సాంబశివరావు, ద్రాక్షారామం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, టేకుమూడి సత్యనారాయణ, కాటే సుబ్రమణ్యనీలు తదితరులు హెచ్చరించారు. సోమవారం సాయంత్రం రామచంద్రపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్ తన స్థాయికి మించి మంత్రి సుభాష్ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల ఆరాధ్యుడుగా, నియోజవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వ పరంగానే కాకుండా, వ్యక్తిగతంగా లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రజల కష్టసుఖాల్లో ఆర్థికంగా, మానసికంగా నిత్యం భరోసా ఇస్తున్న మంత్రిపై అవినీతి ఆరోపణలు చేయడం నీచమైన సంస్కృతి అని విమర్శించారు. సొంత ప్రయోజనాలు చూసుకునే వ్యక్తి అయితే ప్రజల కోసం తన సొంత నిధులు హెచ్చించి కష్టాల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయాలు, జాబ్ మేళాలు, విద్యార్థులను దత్తత తీసుకుని ఉన్నత చదువులు చదివించడం వంటి కార్యక్రమాలు ఎవరైనా చేస్తారా అని ప్రశ్నించారు. గొప్ప గొప్ప మేధావులు ఉన్న కృష్ణా జిల్లాకు ఇంచార్జ్ మంత్రిగా, రాష్ట్ర మంత్రిగా ఉన్నత ఆశయాలతో పనిచేస్తున్న మంత్రి సుభాష్ కు మీకు పోలిక ఏంటి అని ప్రశ్నించారు. 'పిల్లి'కి బిక్షం పెట్టని వారు కూడా.. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లడం తప్పు కాదు కానీ, వ్యక్తిగత విమర్శలు చేయడం దారుణమన్నారు. గత ఐదేళ్లలో వైఎస్ఆర్సిపి చేయలేని అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం కేవలం 11 నెలల్లోనే చేయడం చూసి




ఓర్వలేక మంత్రి సుభాష్ పై, ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం నీచ సంస్కృతి అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారమే నియోజవర్గంలో అన్ని పనులు జరుగుతున్నాయని, చట్టం తన పని తాను చేసుకు పోతుందని, వైఎస్ఆర్సిపి స్వార్థ ప్రయోజనాల కోసం అభివృద్ధికి ఆటంకం కలిగించే దుష్ప్రచారం ఆపాలని ఆగ్రహం వ్యక్తం చేశార. గత వైఎస్ఆర్సిపి పాలనలో జరిగిన భూ దందాలు, మైనింగ్ మాఫియా, మద్యం మాఫియా, గంజాయి రవాణా వంటి అక్రమాలు ప్రజలందరికీ తెలుసు అన్నారు. అందుకే ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. అలాగే రైతుల దగ్గర నుంచి తడిసిన ధాన్యాన్ని ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించి, రైతులకు 24 గంటల్లోపే వారి ఖాతాల్లో సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి పలు నిర్ణయాలు తీసుకుంటుందని, వీటివల్ల ఎవరూ ఇబ్బందులు పడరన్నారు. జగన్ పై విమర్శలు నుద్దేశించి మాట్లాడుతూ విమర్శలు స్వీకరించలేని వాళ్లు ఎదుటివారిపై విమర్శలు చేయకూడదని సూచించారు. గత ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ చేసిన అక్రమాలు చూసే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. గత వైసిపి పాలనలో ఇసుక రవాణా చేసిన వారే కొనసాగుతున్నారని, మా పార్టీ నాయకులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, జాస్తి విజయలక్ష్మి, రవ్వా భూషణం, అల్లం శ్రీనివాస్, భీమారావు, గోపాలకృష్ణ, విజయలక్ష్మి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కడపలో జరిగే మహానాడు ను జయప్రదం చేయండి... ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్



వెల్దుర్తి మే 26 (శ్రీ చక్ర) : ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి నాయకులు ఎల్ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం స్థానిక వెల్దుర్తి స్వగృహం నందు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగే మహానాడు కార్యక్రమంలో జరుపుకోవాలని ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ మహానాడు కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్యకర్త హాజరై మహా మేధావులు పార్టీ ప్రయోజనాల గురించి ప్రభుత్వ పథకాలు పార్టీ ఆవిర్భావం, తదితర కార్యక్రమాల అంశాలపై జరుగుతున్నటువంటి మహానాడుకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. మహానాడు కార్యక్రమం మన రాయలసీమలో ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. టిడిపి నాయకులు కార్యకర్తలు తప్పకుండా హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# మహానాడు ను విజయవంతం చేద్దాం - టీడీపీ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి



మంత్రాలయం , మే 26,(శ్రీచక్ర) : కడపలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి మంత్రాలయం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు ,కార్యకర్తలు తరలి వెళ్లి విజయవంతం చేద్దామని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వారి స్వగృహంలో మంత్రాలయం నియోజకవర్గం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలం నుంచి నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ వచ్చేలా చూడలన్నారు. మహనాడు కు వచ్చే కార్యకర్తలకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గం నుండి దాదాపు 70 ప్రవేయిట్ వాహనాలు , 30 స్కూల్ బస్సు ల్లో మహనాడు కు తరలి వెళుతున్నట్లు ఆయన తెలిపారు.

# పల్నాడులో ప్రతీకారాలు..

గుంటూరు, మే26 పల్నాడు జిల్లా.. సున్నితమైన ప్రాంతం. అందులోనూ మాచర్ల నియోజకవర్గం అత్యంత సున్నితమైనది. ఇక్కడ ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టం. ఫ్యాక్షన్ గొడవలు నిత్యం జరుగుతాయి. తాజాగా ఆధిపత్య పోరు కారణంగా.. ఇద్దరు టీడీపీ నాయకులను దారుణంగా చంపేశారు. పల్నాడు ప్రాంతం మరోసారి ఉలిక్కిపడింది. వెల్దుర్తి మండలంలో ఆధిపత్య పోరు ఇద్దర్ని బలి తీసుకుంది. బోదిలవీడులో జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు అనే అన్నదమ్ముల్దిద్దరిని కారుతో ఢీకొట్టి హతమార్చారు. అత్యంత సమస్యాత్మక గ్రామం గుండ్లపాడుపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతోనే హత్యలు జరిగాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ రెండు హత్యలు ముందస్తు వ్యూహంలో భాగంగానే జరిగినట్టు తెలుస్తోంది.గుండ్లపాడు గ్రామానికి చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు.. తెలంగాణలోని నక్కలగూడెంకు ఓ శుభకార్యానికి వెళ్లారు. మొత్తం నాలుగు ద్విచక్ర వాహనాలపై 8 మంది వెళ్లారు. కార్యక్రమం ముగించుకుని అందరూ గుండ్లపాడుకు బయలుదేరారు. అయితే.. మాచర్ల నుంచి గ్రామానికి వెళ్లే క్రమంలో రెండు బైక్‌లు కొంత ముందుగా వెళ్లాయి. ఆ తర్వాత జవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు బయలుదేరారు. వీరి వెనకాల జవిశెట్టి వెంకటేశ్వర్లు అల్లుడు, మరొకరు వస్తున్నారు.వీరందరికంటే ముందు గుండ్లపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బైక్‌పై వెళుతూ.. వీరి సమాచారాన్ని ఎప్పటికప్పుడు హంతకులకు తెలియజేశారు. ఈ సమాచారం ఆధారంగా.. తొలుత రెండు ద్విచక్ర వాహనాలు వెళ్లిన తర్వాత.. మూడో బైక్‌పై వస్తున్న అన్నదమ్ములిద్దరిని కారుతో గుద్ది చంపేశారు. కోటేశ్వరరావు కొనఊపిరితో ఉన్నాడని గుర్తించి.. రాయితోమోది చంపేశారు. వెనుకగా వస్తున్న వారిని చూసి హంతకులు పరారయ్యారు. హంతకులకు సమాచారం ఇచ్చిన వ్యక్తి కూడా తన వాహనాన్ని అక్కడే పడేసి పారిపోయినట్లు ప్రచారం జరుగుతోంది.గుండ్లపాడు.. సున్నితమైన గ్రామం. ఇక్కడ గొడవలు జరగకుండా పోలీసులు అనేక చర్యలు చేపట్టారు. స్వయంగా జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు పల్లె నిద్ర చేశారు. ప్రశాంత వాతావరణంలో జీవించాలని హితబోధ చేశారు. అయినా ఫలితం లేదు. వర్గపోరు ఆగలేదు. టీడీపీ కార్యకర్త చంద్రయ్య హత్య జరిగిన నాటి నుంచి గ్రామంలో పోలీసుల పికెట్ కొనసాగుతోంది. అయినా గొడవలు జరుగుతూనే ఉన్నాయి.ఈ గ్రామంలో ఏప్రిల్‌లో ఫ్లెక్సీ వివాదం రాజుకుంది. అప్పటినుంచీ శాంతిభద్రతలు అదుపులో లేవనే టాక్ వినిపిస్తోంది. వర్గపోరు నివురుగప్పిన నిప్పులా ఉంది. పోలీసులు ముందే ఈ విషయాన్ని గ్రహిస్తే.. ప్రాణాలు పోయేవి కావని అంటున్నారు. ఈ హత్యలపై స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. టీడీపీలోనే ఉంటూ కొందరు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, అందుకే వీరికి పిన్నెల్లి సోదరులు వత్తాసు పలకడంతో జంట హత్యలు చేసినట్లుగా ఆయన ఆరోపించారు.

# శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

తిరుమల,తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు అభిషేక సేవలో దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. సోమవారం నాడు శ్రీవారి దర్శనార్థం తిరుమల విచ్చేసిన గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి మానవేంద్రనాథ్ రాయ్, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి టి.సి.డి.శేఖర్ రావు, కర్ణాటక లోకాయుక్త జస్టిస్ బి.ఎస్.పాటిల్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, సినీనటి సురేఖవాణి, మండలి బుద్ధప్రసాద్, ప్రభుత్వ విప్ వెంకట్రావు, గోల్డ్ మాన్ విజయ్ కుమార్, మల్లికార్జున అప్పు స్వామివారిని దర్శించుకుని మొక్కలు ఆలయంలోని రంగనాయక మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేయగా, అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

# పత్తి, మిర్చి ప్యాకెట్ విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తున్న పెస్టిసైడ్స్, ఎంటర్ప్రైజెస్ షాప్ యజమానులపై చర్యలు తీసుకోవాలి,

ఎమ్మిగనూరు,మే,26( శ్రీ చక్ర ):- ఎమ్మిగనూరు పట్టణంలోని నకిలీ విత్తనాలు, నకిలీ బయోమందులు అమ్ముతున్న వంటి దుకాణాలపై విచారణ చేపట్టి వెంటనే వారి యొక్క షాప్ లైసెన్స్ ను రద్దు చేసి తగిన చర్యలు తీసుకోని, అలాంటి షాపు యజమానులపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న డిమాండ్ చేశారు.ఎమ్మిగనూరు పట్టణంలోని పెస్టిసైడ్ షాపుల్లో పత్తి విత్తనాలను చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంతాల్లోని అమాయకులైన రైతులకు అధిక ధరలకు విక్రయిస్తున్న షాప్ యజమానులపై వెంటనే చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం పరిధిలోని చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా, మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని తదితర మండలాల్లో చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంతాల్లోని జోరుగా నకిలీ పత్తి విత్తనాలు అమ్ముతున్న దుకాణాలపై ఆకస్మికంగా తనిఖీ చేసి, అలాంటి షాప్ యజమానులపై దాడులు చేసి వారి లైసెన్సులను రద్దు చేసి అలాంటి షాప్ యజమానులపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న డిమాండ్ చేస్తూ స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో చాలా ఫెర్టిలైజర్స్ ,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ కంపెనీ దుకాణాలు పత్తి, మిర్చి ప్యాకెట్ విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తూ అమాయకులైన ప్రజల నుండి రోజురోజుకు లక్షలు గడిస్తున్నారని అలాంటి షాప్ యజమానులపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ప్రభుత్వం సిఫారసు చేసిన పత్తి మిర్చి ప్యాకెట్ విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని వారు డిమాండ్ చేశారు.కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి నకిలీ పత్తి,మిర్చి విత్తనాలను పట్టణంలో కొంతమంది షాప్ యజమానులు యదేచ్చగా




అక్కడక్కడ కొన్ని దుకాణాల్లో అమాయకులైన రైతులకు అంటగడుతున్నారని అలాంటి షాపులపై దాడులు చేసి, తగిన చర్యలు తీసుకోని, అలాంటి షాప్ యజమానులపై క్రిమినల్ కేసులు పెట్టాలని రైతు కూలీ సంఘం నాయకులు ఆరోపించారు. ఎమ్మిగనూరు మండల పరిధిలోని చాలా గ్రామాలలో కూడా అక్కడక్కడ జోరుగా నకిలీ పత్తి,మిర్చి విత్తనాలను జోరుగా అమ్ముకుంటూ పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. అమాయకులైన అన్నదాతలతో ఆడుకుంటున్న పత్తి,మిర్చి పెస్టిసైడ్స్,ఎంటర్ప్రైజెస్ షాప్ యజమానులపై వెంటనే చర్యలు తీసుకొని, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న నకిలీ పత్తి, మిర్చి వ్యాపారికులపై తక్షణమే ఎమ్మిగనూరు మండల వ్యవసాయ శాఖ ఏడి అధికారులు పట్టణ మరియు మండల పరిధిలోని అన్ని దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వ్యాపారికులపై నకిలీ పత్తి మిర్చి విత్తనాలు,నకిలీ పురుగు మందులు అమ్ముతున్న షాప్ యజమానులపై ఆకస్మిక దాడులు నిర్వహించి, వెంటనే అలాంటి వారిపై చర్యలు తీసుకోని వారి యొక్క లైసెన్సులను వెంటనే రద్దు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి ఏడీ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు పెద్దారెడ్డి, మల్లికార్జున,నరసింహులు,రాముడు ,జయరాం ,ఐ.ఎఫ్.టి.యుజిల్లానాయకులుబాలరాజు,బాబు,వీరంజినేయులు తదితర రైతులు పాల్గొన్నారు.

# టీం3 డీం3 తో విజయసాయిరెడ్డి...

## వైరల్ గా మారిన వీడియో

విజయవాడ, మే 26 రాష్ట్రంలో లిక్కర్ స్కామ్ వ్యవహారంపై వేగంగా దర్యాప్తు జరుగుతోంది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారిని అధికారులు ప్రశ్నించారు. వారిలో విజయసాయి రెడ్డి కూడా ఉన్నారు. అయితే.. ఆయన విచారణకు హాజరయ్యే ముందు టీడీపీ కీలక నేతతో భేటీ అయ్యారనే వార్త ఇప్పుడు సంచలనంగా మారింది.లిక్కర్ స్కామ్‌పై ప్రత్యేక దర్యాప్తు బృందం దూకుడుగా వెళ్తోంది. ఇప్పటికే గత ప్రభుత్వంలో కీలక వ్యవహరించిన నాయకులు, అధికారులను ప్రశ్నించింది. ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి సహా మరికొందరిని అరెస్టు చేసింది. అంతకుముందు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయి రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. తాజాగా విజయసాయికి సంబంధించి సంచలన విషయం టాక్ ఆఫ్ ది ఏపీగా మారింది.లిక్కర్ స్కామ్ కేసులో సిట్ విచారణకు హాజరు కాబోయే ముందు రోజు సాయంత్రం.. విజయసాయి రెడ్డి తెలుగుదేశం పార్టీ కీలక నేత టీడీ జనార్ధన్‌ను కలిసినట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. టీడీ జనార్ధన్, విజయసాయి రెడ్డి ఒకరి వెంట ఒకరు.. ఒక ఇంట్లోకి వెళ్లడం, ఆ తర్వాత ఎవరికి వారుగా బయటకు వచ్చి వేర్వేరు కార్లలో వెళ్లడానికి సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ కేసులో విజయసాయిరెడ్డికి టీడీపీనేతలతో సంబంధం ఉన్న వీడియోను వైసీపీ నేతలు బయటపెట్టారు. ఇటీవల వైఎస్ జగన్ కూడా విజయసాయిరెడ్డి చంద్రబాబుతో విజయసాయిరెడ్డి లాలూచీ పడ్డారని ఆరోపించిన నేపథ్యలో ఈ వీడియో ప్రాధాన్యత సంతరించకుంది. విజయసాయిరెడ్డికి టీడీపీ నేతలు టచ్ లో ఉన్నారని తెలియజేసేందుకు ఈ వీడియోను వైసీపీ నేతలు విడుదల చేసినట్లు కనపడుతుంది. తెలుగుదేశం పార్టీతో కుమ్మక్కై విజయసాయిరెడ్డి తన పదవులకు రాజీనామా చేశారన్న దానికి కూడా ఈ వీడియో ఒక ఉదాహరణ అని వైసీపీ నేతలు చెబుతున్నారు. విజయసాయిరెడ్డిని లోబర్చుకున్న టీడీపీ నేతలు ఆయనను కలసి జగన్ పై కావాలని మద్యం స్కాం కు సంబధించి ఆరోపణలు చేశారని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ హయాంలో జరిగిన మద్యం స్కామ్ కేసులో ఇప్పటికే ఏడుగురు కీలక నిందితులను అరెస్ట్ చేసిన స్పెషల్ ఇన్విస్టిగేషన్ చేసిన పోలీసులు ఈ కేసులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు మిధున్ రెడ్డితో పాటు అవినాష్ రెడ్డి తో పాటు జగన్ పేర్లు కూడా ప్రచారంలో ఉన్నాయి. ఇందులో మిధున్ రెడ్డికి ఇప్పటికే నోటీసులు ఇచ్చారు. అసలు ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కేసిరెడ్డి పేరును బయటపెట్టింది విజయసాయిరెడ్డి. ఆయన ఆ పేరు బయటపెట్టిన తర్వాత మాత్రమే కేసులో మరింత వేగం పెరిగింది. రాజ్ కేసిరెడ్డితో పాటుగా తాజాగా మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, జగన్ ఓస్డీగా పనిచేసిన కృష్ణమోహన్ రెడ్డిలను కూడా సిట్ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. . అయితే విజయసాయిరెడ్డిని కూడా సిట్ అధికారులు విచారణకు పిలిచిన సమయంలో తెలుగుదేశం పార్టీ కి చెందిన కీలక నేత, చంద్రబాబు నాయుడుకు అత్యంత ఆప్తుడు అయిన తొండెపు దశరథ జనార్ధన్ విజయసాయిరెడ్డితో సమావేశమవ్వడం ఈ వీడియోలో కనిపిస్తుంది. వైర్ పత్రిక కథనం కూడా ఈ విషయాన్ని ప్రచురించింది. దీంతో మద్యం స్కామ్ కేసులో విజయసాయిరెడ్డి టీడీపీ డైరెక్షన్ లోనే పనిచేస్తున్నారనడానికి ఇదే నిదర్శనమంటూ వైసీపీ నేతలు సోషల్ మీడియాలో పెద్దయెత్తున పోస్టింగ్ లు పెడుతున్నారు. కావాలని జగన్ తో పాటు ఆయన కోటరీగా చెప్పుకునే వారిని ఇబ్బంది పెట్టేందుకు విజయసాయిరెడ్డి టీడీపీ చేతిలో పావుగా మారారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. సిట్ విచారణకు హాజరయ్యే ఒకరోజు ముందు టీడీపీ నేత తొండెపు దశరథ జనార్ధన్ తో విజయసాయిరెడ్డి మాట్లాడటం, తర్వాత ఆయన బయటకు వచ్చి రాజ్ కేసిరెడ్డి పేరు బయటకు చెప్పడంతో పాటు కోటరీ గురించి కూడా ప్రస్తావించడం వంటి అంశాలను కలగలిపి ఈ అంశాన్ని హైలెట్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. మార్చి 11 సాయంత్రం 5:49 గంటలకు విజయసాయి రెడ్డి.. తాడేపల్లిలోని పార్క్ విల్లేలో.. విల్లా నెం. 27లోకి వెళ్లినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ విల్లా ప్రముఖ నిర్మాత ఆది శేషగిరిరావుదని సమాచారం. విజయసాయి రెడ్డి లోపలికి వెళ్లిన కొద్ది సేపటికి.. టీడీ జనార్ధన్ అదే విల్లాలోకి వెళ్లారు. సుమారు 45 నిమిషాల పాటు వారిద్దరూ ఆ ఇంట్లోనే భేటీ అయినట్టు ప్రచారం జరుగుతోంది. సాయంత్రం 6:50 గంటలకు విజయసాయి రెడ్డి బయటకు రాగా.. ఆ వెంటనే జనార్ధన్ కూడా విల్లా నుంచి వెళ్లిపోయారు. దీనికి సంబంధించి సీసీ టీవీ ఫుటేజీ అంటూ వీడియోలు వైరల్ అవుతున్నాయి.లిక్కర్ స్కామ్ కేసు విచారణకు హారజరు కావడానికి కొన్ని గంటలు ముందు ఈ భేటీ జరగడం పలు అనుమానాలకు దారితీస్తోందని.. వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ భేటీ జరిగిన కొన్ని గంటలు తరువాత.. విజయసాయి రెడ్డి సీఐడీ విచారణకు హాజరైనట్టు తెలుస్తోంది. విజయసాయిరెడ్డి నుంచి జగన్ మీడియా సమావేశంలో విమర్శలు చేసిన తర్వాత ఎటువంటి రెస్పాన్స్ రాలేదు. దీంతో పాటు త్వరలోనే విజయసాయిరెడ్డి బీజేపీలో చేరి పదవులు పొందుతారన్న ప్రచారం కూడా సోషల్ మీడియాలో జరుగుతుంది. మొత్తం మీద జగన్ చేసిన ఆరోపణలకు అద్దం పడుతూ సాయిరెడ్డితో తొండెపు దశార్ధన్ కలిసిన వీడియో బయటకు రావడం ఏపీ రాజకీయాల్లో కలకలం రేపుతుంది.విచారణ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు.

# ఏపీలో ఫేస్ పే టెక్నాలజీ...

విజయవాడ, మే 26 వేగంగా సేవలు అందించడానికి బ్యాంకులు ఎన్నో వ్యవస్థలను అందుబాటులోకి తీసుకొచ్చాయి. అయినా క్షేత్రస్థాయిలో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సరికొత్త ఆలోచన చేసింది. ఫేస్ పే యంత్రాలను అందుబాటులోకి తీసుకొచ్చింది.టెక్నాలజీ ఇంత పెరుగుతున్నా.. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు పొందడానికి ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. డబ్బులు తీసుకోవడానికి బ్యాంకుల్లో గంటల తరబడి నిలబడుతున్నారు. అప్పుడప్పుడు ప్రభుత్వ పథకాల నిధులు విడుదలైన సమయంలో రద్దీ విపరీతమైన ఉంటోంది. ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ఏపీ గ్రామీణ బ్యాంకు.. కీలక నిర్ణయం తీసుకుంది. ఫేస్ పే పేరుతో.. ఓ యంత్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఖాతాదారులు రెండు నిమిషాల్లోపే బ్యాంకు నుంచి డబ్బు తీసుకెళ్లవచ్చని అధికారులు చెబుతున్నారు.సాధారణంగా ఖాతాదారులు బ్యాంకుకు వెళ్లి విత్ డ్రా ఫామ్ నింపి, కౌంటరులో ఇచ్చాక డబ్బులు తీసుకునేందుకు సమయం పడుతోంది. చదువురాని వారైతే.. మరొకరితో ఫామ్ నింపించుకోవాల్సి వస్తోంది. అప్పుడప్పుడు రాసే వారు దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను నివారించేందుకు ఫేస్ పే యంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో ఖాతా ఉన్నవారు.. ఈ యంత్రం వద్ద నిల్చుంటే అందులోని కెమెరా ఆన్ అవుతుంది. అకౌంట్ నంబరు ఎంటర్ చేయాల్సిన పని లేదు. యంత్రం ఖాతాదారు ముఖాన్ని గుర్తించి వారి ఖాతాలో ఎంత సొమ్ము ఉందో చెబుతుంది. ఎంత కావాలో నమోదు చేయగానే.. వారి పేరుతో వోచర్ వస్తుంది. దీన్ని సరిచూశాక ఓకే అనే బటన్ నొక్కితే.. యంత్రం నుంచి ప్రింట్ వస్తుంది. దానిపై సంతకం లేదా వేలిముద్ర వేసి కౌంటర్‌లో ఇస్తే నగదు ఇస్తారు.ఫేస్ పే యంత్రాలను ప్రయోగాత్మకంగా ప్రస్తుతం పది శాఖల్లో ఏర్పాటు చేశామని.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఛైర్మన్ ప్రమోద్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. ఖాతాదారుల ఫొటో డేటా ఆధారంగా ఇవి పని చేసేలా సాంకేతిక బృందం రూపొందించిందని వివరించారు. భవిష్యత్తులో ఏటీఎం తరహాలో డబ్బులు తీసుకునేలా సాంకేతికత అందుబాటులోకి తేవడానికి ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు

# మహానాడులో రాయలసీమ రుచులు

కడప, మే 26, డపలో మహానాడు ప్రారంభం అవుతుంది. మొత్తం మూడు రోజుల పాటు జరిగే మహానాడుకు కోం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపటి నుంచి మహానాడులో పాల్గొనేందుకు కడప కు కార్యకర్తలు రావడం ప్రారంభమవుతుంది. దీంతో మహానాడు ప్రాంగణం వద్ద, కడప జిల్లాలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఐదారుగురు ఎస్పీ స్థాయి అధికారులు మహానాడు పర్యవేక్షణ బాధ్యతను తీసుకున్నారు. మహానాడు మూడు రోజుల పాటు అంటే ఈ నెల 27వ తేదీన ప్రారంభమై29వ తేదీన ముగియనుంది. మూడు రోజుల పాటు కడప నుంచే పరిపాలన జరుగుతుంది. ముఖ్యమంత్రి నుంచి మంత్రివర్గం దాదాపు అక్కడే ఉండటంతో అక్కడి నుంచే పాలన అందించనున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే పార్టీ నేతలు చేశారు. ఇక మహానాడు అంటే అందరికీ గుర్తుకు వచ్చేది భోజనాలు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమం అంటే భోజనం విషయంలో రాజీ ఉండదు. తృప్తిగా కార్యకర్తలకు భోజనాలు పెట్టే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే. అత్యంత పకడ్బందీగా భోజన ఏర్పాట్లు చేయడంలో మంచి అనుభవం ఉన్న పార్టీ కూడా అది. రాష్ట్రంలోని అన్ని రకాల రుచులను ఎక్కడ పెట్టినా వండి వడ్డించడం మహానాడులో ప్రతి ఏడాది జరిగేదే. అదే సమయంలో ఎక్కడ మహానాడు జరిగితే అక్కడ ఫేమస్ అయిన వంటకాలు మిగిలిన ప్రాంతాల నుంచి వచ్చిన వారికి అందించడం కూడా ఒక్క టీడీపీలోనే సాధ్యమవుతుంది. భోజన ఏర్పాట్లు కూడా పకడ్బందీగా చేస్తారు. కార్యకర్తలు, నేతలు, మంత్రులు, అధికారులు, పోలీసులు ఇలా విడివిడిగా వారికి కౌంటర్లతో పాటు వివిధ ప్రదేశాల్లో ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తారు కడప జిల్లాలో జరిగే మహానాడులోనూ అదరిపోయే వంటకాలు సిద్ధం చేస్తున్నారు. దాదాపు ఇరవై రెండు రకాల వంటకాలు సిద్ధమవుతున్నాయి. కడపలో ప్రసిద్ధి చెందిన వంటకాలతో పాటు ఇరవై రెండు రకాల మెనూను సిద్ధం చేసినట్లు తెలిసింది. రోజులకు వేలాది మందికి టిఫిన్లతో పాటు స్నాక్స్ రెండు పూట భోజన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. మూడు రకాల చెట్నీలు కారంపొడి మామూలే. కాఫీ, టీలు మామూలే. వచ్చిన కార్యకర్త నుంచి నేతలు, మంత్రులు వరకూ ఇక్కడే భోజనాలు చేయనుండటంతో వారికోసం ప్రత్యేకంగా తయారు చేయడానికి ఇప్పటికే వంట తయారు చేసేవాళ్లు కడపకు చేరుకున్నారు. వారికి ప్రత్యేకంగా రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించడంతో అక్కడే వంటకాలు ప్రారంభించనున్నారు. కూరగాయలు తరగడం దగ్గర నుంచి వంటలు సిద్ధమయ్యే వరకూ ఆ రెండు ఎకరాల్లోనే చేయాలని, వెజ్, నాన్ వెజ్ లకు ప్రత్యేకంగా నిపుణులైన వారిని రప్పించారు. కడపలో మహానాడులో బ్రేక్ ఫాస్ట్ కింద కడప ఎర్ర కారం దోసెలతో పాటు ఇడ్లీ, వడ, పొంగల్, పూరిలను సిద్ధం చేయనున్నారు. అలాగే భోజనాల్లోకి వెజిటేరియట్ లో గుత్తివంకాయ కూరతో పాటు దొండకాయ ఫ్రై, పప్పు, సాంబారు, రసం, గడ్డ పెరుగుతో వడ్డించనున్నారు. ఇక నాన్ వెజ్ లో మటన్ కర్రీ, రొయ్యల వేపుడు, చికెన్ వేపుడు, చేపల పులుసు వంటివి సిద్ధం చేస్తున్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## సికందర్ రాజా సంచలన ఇన్నింగ్స్.. లాహోర్‌కు పాకిస్థాన్ సూపర్ లీగ్ టైటిల్




లాహోర్: జింబాబ్వే ఆల్ రౌండర్ సికందర్ రాజా స్టన్నింగ్ ఆటను ప్రదర్శించాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో లాహోర్ క్వలాండర్స్ జట్టు తరపున అతను వీరవిహారం చేశాడు. కేవలం 7 బంతుల్లో 22 రన్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. వాస్తవానికి పీఎస్ఎల్ ఫైనల్ మ్యాచ్ కోసం టాస్ వేయడానికి 10 నిమిషాల ముందే అతను లాహోర్ స్టేడియం చేరుకున్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో ఆడిన సికందర్ రాజా ఆగమేఘాల మీద లాహోర్ చేరుకున్నాడు. బర్మింగ్‌హామ్ నుంచి విమానంలో వచ్చిన అతను.. లాహోర్ జట్టుకు టైటిల్ అందించాడు.ఆదివారం పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫైనల్లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన క్వెట్టా గ్లాడియేటర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 201 రన్స్ చేసింది. ఆ జట్టులో నవాజ్ 76 రన్స్ చేశాడు. ఆ తర్వాత భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన లాహోర్ జట్టుకు మరో బంతి మిగిలి ఉండగా విజయాన్ని అందుకున్నది. లాహోర్ టీమ్‌లో పెరీరా 62, నహీమ్ 46, షఫీక్ 41, రాజా 22 రన్స్ చేశారు. ఆరు వికెట్ల తేడాతో లాహోర్ గెలిచింది.ఈ మ్యాచ్‌లో సికందర్ రాజా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు. 24 గంటల క్రితం ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో ఆడిన రాజా ఆ మ్యాచ్‌లో 25 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఆ తర్వాత 20 ఓవర్ల వరకు బ్యాటింగ్ చేశాడు. ఆ మ్యాచ్‌లో జింబాబ్వే ఓటమి పాలైంది. కానీ లాహోర్‌లో జరుగుతున్న పీఎస్ఎల్ ఫైనల్ మ్యాచ్‌కు అతను హాజరయ్యేందుకు కష్టపడ్డాడు. బర్మింగ్‌హామ్ నుంచి విమానంలో అతను దుబాయ్ మీదుగా లాహోర్‌కు చేరుకున్నాడు. బర్మింగ్‌హామ్‌లో డిన్నర్ చేశాడని, దుబాయ్‌లో బ్రేక్‌ఫాస్ట్ చేశాడని, అబుదాబిలో లంచ్ చేశాడని, మళ్లీ పాకిస్థాన్‌లో డిన్నర్ చేసినట్లు చెబుతున్నారు.3 ఓవర్లలో 47 రన్స్ అవసరమైన దశలో బ్యాటింగ్‌కు దిగిన సికందర్ రాజా బ్రేవ్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. చివరకు 3 బంతుల్లో 8 రన్స్ అవసరమైన టైంలో రెండు బౌండరీలు కొట్టి జట్టుకు థ్రిల్లింగ్ విక్టరీ అందించాడు. దీంతో లాహోర్ మూడోసారి టైటిల్ చేజిక్కించుకున్నది.

## ఇంగ్లాండ్ పర్యటనలో టెస్టుల్లో అరంగేట్రం.. ఈ ముగ్గురు మామూలోళ్లు కాదు!



జూన్ 20 నుంచి భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్ పర్యటన కోసం బీసీసీఐ 18 మంది సభ్యుల జట్టును కూడా ప్రకటించింది. రోహిత్ శర్మ టెస్టుల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత బీసీసీఐ ఇప్పుడు శుభ్‌మన్ గిల్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించగా.. రిషబ్ పంత్ ను వైస్ కెప్టెన్‌గా నియమించింది. ఇప్పుడు ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ తరపున టెస్టుల్లో అరంగేట్రం చేయగల ముగ్గురు ఆటగాళ్ల గురించి తెలుసుకుందాం.యువ బ్యాటర్ సాయి సుదర్శన్ ఐపీఎల్ 2025లో తన క్లాస్ బ్యాటింగ్‌తో అందరి హృదయాలను గెలుచుకున్నాడు. సాయి సుదర్శన్ టెక్నికల్ షాట్లు ఆడగలడు. అతని టైమింగ్ అద్భుతంగా ఉంటుంది. సాయి సుదర్శన్ 29 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు కూడా ఆడి 1957 పరుగులు చేశాడు. సాయి సుదర్శన్ పేరు మీద ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 7 సెంచరీలు, 5 అర్థ సెంచరీలు ఉన్నాయి. ఇంగ్లాండ్ పర్యటనలో సాయి సుదర్శన్ అరంగేట్రం దాదాపు ఖాయం.29 ఏళ్ల టాప్ ఆర్డర్ బ్యాటర్ అభిమన్యు ఈశ్వరన్ ఈ సారి ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ తరపున టెస్ట్ అరంగేట్రం చేయనున్నాడు. అభిమన్యు ఈశ్వరన్ 101 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 27 సెంచరీలు, 29 హాఫ్ సెంచరీల సాయంతో 7674 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్టుల నుంచి రిటైర్మెంట్ తీసుకున్న నేపథ్యంలో అభిమన్యు ఈశ్వరన్ టాప్ ఆర్డర్‌లో ఆడే అవకాశం లభించవచ్చు. అభిమన్యు ఈశ్వరన్ ఇంగ్లాండ్ లయన్స్ జట్టుతో ఆడే ఇండియా ఏ జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరిస్తాడు.ఎడమచేతి వాటం పేసర్ అర్ష్ దీప్ సింగ్ తొలిసారి భారత టెస్ట్ జట్టులోకి ఎంపికయ్యాడు. అర్ష్‌దీప్ సింగ్‌కు కూడా అరంగేట్రం చేసే అవకాశం లభించవచ్చు. అర్ష్‌దీప్ సింగ్ 21 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 66 వికెట్లు పడగొట్టాడు.

## చరిత్ర సృష్టించిన ఆర్సీబీ.. అలా చేసిన తొలి జట్టుగా!

ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)జట్లలో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) మరో ఘనతను తన ఖాతాలో వేసుకుంది. రజత్ పాటిదార్ నేతృత్వంలోని ఈ జట్టు ఇప్పుడు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో 2 కోట్ల మంది ఫాలోవర్లను దాటింది. దీంతో ఆ ఘనతను సాధించిన మొదటి ఐపీఎల్ ఫ్రాంచైజీగా ఆర్సీబీ నిలిచింది. ఈ రికార్డు నేపథ్యంలో ఆర్సీబీ ఇప్పటివరకు ఒక్క టైటిల్ కూడా గెలవకపోయినా ఆర్సీబీకి అభిమానుల సంఖ్యలో ఎలాంటి కొరత లేదని రుజువు చేస్తోంది. జట్టులోని స్టార్ ఆటగాళ్ల ప్రజాదరణ, ముఖ్యంగా విరాట్ కోహ్లీ వంటి ప్రజాదరణ, జట్టు సోషల్ మీడియా ఉనికిని క్రమంగా బలోపేతం చేసింది.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 2 కోట్ల మార్కును దాటినప్పటికీ చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్కే), ముంబై ఇండియన్స్ వంటి ఇతర ప్రముఖ ఫ్రాంచెజీలు కూడా ఈ సంఖ్యకు దగ్గరగా ఉన్నాయి కానీ ప్రస్తుతం వెనుకబడి ఉన్నాయి. చెన్నైకి 18.6 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉండగా.. ఐదుసార్లు ఛాంపియన్లు అయిన ముంబై ఇండియన్స్ 18 మిలియన్ల మంది ఫాలోవర్లతో జాబితాలో మూడో స్థానంలో ఉంది.మే 27న జరిగే చివరి లీగ్ దశ మ్యాచ్‌లో ఆర్సీబీ లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఆ జట్టు 19 పాయింట్లకు చేరుకుంటుంది. మొదటి క్వాలిఫయర్ ఆడటానికి కూడా అర్హత సాధిస్తుంది. ఈ పనిలో జట్టు విజయవంతమైతే ఫైనల్స్‌కు చేరుకోవడానికి ఒకటి కాదు రెండు అవకాశాలు లభిస్తాయి. మరోవైపు ఆ జట్టు లక్నో జట్టు



చేతిలో ఓడిపోతే మరోసారి ఎలిమినేటర్ ఆడవలసి ఉంటుంది.మే 27న జరిగే చివరి లీగ్ దశ మ్యాచ్‌లో ఖీఅః లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే, ఆ జట్టు 19 పాయింట్లకు చేరుకుంటుంది మరియు మొదటి క్వాలిఫయర్ ఆడటానికి కూడా అర్హత సాధిస్తుంది. ఈ పనిలో జట్టు విజయవంతమైతే, ఫైనల్స్‌కు చేరుకోవడానికి ఒకటి కాదు రెండు అవకాశాలు లభిస్తాయి. మరోవైపు, ఆ జట్టు లక్నో జట్టు చేతిలో ఓడిపోతే, మరోసారి ఎలిమినేటర్ ఆడవలసి ఉంటుంది. ఇదికాకుండా పంజాబ్ కింగ్స్ ముంబైని ఓడించినట్లయితే పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉండడానికి ఆర్సీబీ విజయం సాధించాలి. ముంబై పంజాబ్‌ను ఓడిస్తే ఆర్సీబీ ఏ తేడాతోనైనా గెలిచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంటుంది.

## బీచ్‌లో పడవ ప్రమాదం.. మాజీ క్రికెటర్ గంగూలీకి తప్పిన ప్రాణాపాయం..!



టీమిండియా మాజీ సారథి సౌరభ్ గంగూలీ సోదరుడు స్నేహశిష్ గంగూలీ ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకున్నాడు. ప్రస్తుతం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్(అంః) అధ్యక్షు డిగా కొనసాగుతున్న ఆయన పూరీలో జరిగిన బోటు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డాడు. రెండు రోజుల క్రితం ఈ సంఘటన జరిగిందని క్యాబ్ తెలిపింది. అసలు ఏం జరిగిదంటే..? భార్య అర్పితతో కలిసి పూరీ బీచ్‌లో మే 24 శనివారం పడవ షికారుకు వెళ్లాడు గంగూలీ.కాసేపటికే వాళ్లు ప్రయాణిస్తున్న పడవ అనుకోకుండా ప్రమాదానికి గురైంది. బోటు రివర్స్ కావడంతో, వాళ్లు భయంతో అరవడం మొదలు పెట్టారు. పడవ మునిపోతుండడం గమనించిన జాలరులు, స్థానికులు పరుగున వెళ్లి గంగూలీ, ఆయన భార్యను కాపాడి ఒడ్డుకు తీసుకొచ్చారు. ఆతర్వాత వైద్య పరీక్షలు అనంతరం.. ఆరోగ్యం బాగానే ఉందని తెలియడంతో ఇరువురు కోల్‌కతా చేరుకున్నారు. ప్రస్తుతం ఇద్దరి ఆరోగ్యం మెరుగ్గా ఉందని క్యాబ్ వెల్లడించింది.'ఆ పడవ ప్రమాదాన్ని తలచుకుంటేనే నాకు భయమేస్తోంది. అది నిజంగా పెద్ద ప్రమాదం. మేము చనిపోతామని అనుకున్నా. అయితే.. మా అరుపులు విన్న జాలరులు, స్థానికులు పరుగున వచ్చి మమ్మల్ని కాపాడారు. ఈ సందర్భంగా జగన్నాథుడికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇది మాకు నిజంగా పునర్జన్మ' అని గంగూలీ తెలిపాడు.తన సోదరుడు ప్రాణాపాయం నుంచి తప్పించుకోవడంతో దాదా సైతం భగవంతుడికి ధన్యవాదాలు తెలిపాడు. తన సోదరుడు, అతడి భార్య పడవ ప్రమాదానికి గురయ్యారనే వార్త తెలిసిన దాదా కంగారు పడిపోయాడు. స్థానికుల సాయంతో వాళ్లిద్దరు క్షేమంగా ఉన్నారని తెలిసి ఊపిరిపీల్చుకున్నాడు గంగూలీ. బెంగాల్ మాజీ క్రికెటర్ అయిన స్నేహశిష్ అన్న గంగూలీ బాటలోనే పయనిస్తూ.. క్యాబ్ అధ్యక్షుడిగా పని చేస్తున్నాడు.

## జూన్‌లో ఇంగ్లండ్ పర్యటన.. జియో హాట్‌స్టార్‌కు డిజిటల్ హక్కులు..!



ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రసారం చేస్తున్న జియో సంస్థ మరోమారు అభిమానులకు క్రీడా వినోదం పంచనుంది. త్వరలో భారత్, ఇంగ్లండ్ ఐదు టెస్టు మ్యాచ్‌ల డిజిటల్ మీడియా హక్కులను జియో హాట్‌స్టార్ దక్కించుకుంది. సోనీ స్పోర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్, కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడె సంస్థలతో పోటీపడి .. డిజిటల్ రైట్స్ సొంతం చేసుకుందని సమాచారం. ఈ విషయాన్ని క్రిక్‌బజ్ సోమవారం వెల్లడించింది.జూన్‌లో మొదలయ్యే ఇంగ్లండ్ పర్యటన డిటిటల్ హక్కుల కోసం ఏప్రిల్ నెల నుంచే జియో హాట్‌స్టార్, సోనీ స్పోర్ట్స్, కల్వర్ మ్యాచ్స్ సంస్థల మధ్య మంతనాలు జరుగుతున్నాయి. అయితే.. భారత జట్టుకు కొత్త కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ను ప్రకటించిన తర్వాత చర్చలు చివరి దశకు వచ్చాయి. ఎట్టకేలకు ఆదివారం జియో హాట్‌స్టార్ ఈ ప్రతిష్ఠాత్మక సిరీస్ డిజిటల్ రైట్స్‌ను సొంతం చేసుకుంది. అయితే.. సోనీ సంస్థ కూడా డిజిటల్ మ్యాచ్‌లను ప్రసారం చేసేందుకు ఇరువురి మధ్య అంగీకారం కుదిరింది.అంతేకాదు.. సోనీ టీవీ నెట్‌వర్క్‌లో కూడా భారత్, ఇంగ్లండ్ టెస్టు సిరీస్ మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. అయితే.. ఇరు జియో, సోనీల మధ్య ఈ ఒప్పందం వచ్చ ఏడాది వరకూ కొనసాగనుంది. 2026లో భారత్.. ఇంగ్లండ్ పర్యటనలో మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. ఈ ఎనిమిది మ్యాచ్‌లను జియో హాట్‌స్టార్‌లో అభిమానులు ఆస్వాదించవచ్చని క్రిక్‌బజ్ తెలిపింది.శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా జూన్‌లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఇరుజట్ల మధ్య జూన్ 20న టెస్టుతో సిరీస్ మొదలవ్వనుంది. జూలై 2న బర్మింగ్‌హామ్‌లో రెండో టెస్టు, అనంతరం జూలై 10న లార్డ్స్ వేదికగా మూడో టెస్టు, మాంచెస్టర్‌లో జూలై 23న నాలుగో మ్యాచ్.. ఓవల్‌లో జూలై 31న ఐదో టెస్టు జరుగనుంది.

## తొలి విదేశీ క్రికెటర్‌గా.. అరుదైన ఫీట్ సాధించిన క్లాసెన్..

న్యూఢిల్లీ: ఐపిఎల్ 18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ చివరి మ్యాచ్‌లో ఘన విజయం సాధించింది. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో 110 పరుగుల తేడాతో గెలుపొందింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అభిమానులకే కాదు.. ప్రేక్షకులందరికీ.. కావాల్సినంత వినోదాన్ని అందించింది. అయితే ఈ విజయంలో సన్‌రైజర్స్ బ్యాట్స్‌మెన్ హెన్రిచ్ క్లాసెన్ కీలక పాత్ర పోషించాడు. తన బ్యాటింగ్‌తో మైదానంలో బౌండరీల వర్షం కురిపించాడు. కేవలం 37 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు.దీంతో ఐపిఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన బ్యాట్స్‌మెన్ల జాబితాలో మూడో స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో క్లాసెన్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపిఎల్ చరిత్రలోనే అత్యధిక స్ట్రైక్‌రేటు(269.23)తో సెంచరీ పూర్తి చేసిన తొలి విదేశీ క్రికెటర్‌గా, ఓవరాల్‌గా రెండో బ్యాట్స్‌మెన్‌గా క్లాసెన్ నిలిచాడు. ఈ లిస్ట్‌లో



మొదటిస్థానంలో యూసుఫ్ పఠాన్ ఉన్నాడు. మ్యాచ్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడినందుకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు' కూ క్లాసెన్ అందుకున్నాడు.

# కాఫీ తాగడం మానేస్తున్నారా? ఒక్కసారిగా మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!



చాలా మందికి కాఫీ లేకుండా రోజు మొదలవుతుందని చెప్పొచ్చు. ఉదయాన్నే కాఫీ తాగడం చాలామందికి ఒక అలవాటు, కొందరికి అయితే అదొక నిత్యక్రియ. కెఫీన్ మనల్ని ఉత్సాహంగా ఉంచుతుంది, మనస్సును చురుకుగా చేస్తుంది. కాఫీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు కొన్ని అనర్థాలూ ఉన్నాయి. కాఫీని మానేస్తే మన ఆరోగ్యంపై చాలా ప్రభావం ఉంటుంది. అయితే, కాఫీ తాగడం పూర్తిగా మానేయాలనుకుంటే మొదట్లో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి, కానీ దీర్ఘకాలంలో కొన్ని గణనీయమైన మార్పులు కూడా కనిపిస్తాయి. 1. శరీరంలో డిటాక్స్ ప్రక్రియ: కాఫీ తాగడం మానేయడం వల్ల కెఫిన్‌ను శరీరం పూర్తిగా వదిలించుకుంటుంది. ఇది డిటాక్స్‌కు సహాయపడుతుంది. కాఫీ అనేది సహజంగా డీహైడ్రేషన్ కారణం కావడంతో, కాఫీ మానేయడం వల్ల శరీరానికి తగినంత నీరు అందుతుంది. " కాఫీ తాగడం వల్ల ఇన్ని నష్టాలున్నాయా..?" 2. నిద్రలో మెరుగుదల: కాఫీలోని కెఫిన్ నిద్రను ప్రభావితం చేస్తుంది. కాఫీని మానేయడం వల్ల నిద్ర గుణాత్మకంగా మెరుగవుతుంది. కాఫీ తీసుకునే వారు తరచుగా నిద్రలో ఆటంకం ఎదుర్కొంటారు. కాఫీ మానేయడం వల్ల నిద్రనక దృఢమైన స్థితి లభిస్తుంది. మరింత ప్రశాంతంగా నిద్రపోవచ్చు. 3. మానసిక ఉద్రిక్తత తగ్గడం: కాఫీ మానేయడం వల్ల కొంతమంది మానసిక శాంతిని పొందుతారు. అధిక కాఫీ సేవనం ఎంజైటీని పెంచుతుంది. కాఫీని మానేసిన తర్వాత మానసిక ఒత్తిడి తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. కొంతమందిలో కాఫీ ఆందోళనను పెంచుతుంది. కాఫీ మానేస్తే, ఆందోళన తగ్గే అవకాశం ఉంది. 4. తక్కువ గుండె స్పందన: కాఫీ తీసుకునే వారిలో గుండె స్పందన ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. కాఫీ మానేయడం వల్ల గుండె స్పందన సాధారణ స్థితికి చేరుకోవచ్చు. కొంతమందికి కాఫీ తీసుకోవడం వల్ల ఆమ్లత్వం (ఆసిడిటీ), గ్యాస్ వంటి జీర్ణ సమస్యలు ఉంటాయి. దీనిని మానేయడం ద్వారా ఇలాంటి సమస్యలు తగ్గుతాయి. " రాత్రిపూట టీ తాగితే ఏమౌతుందో తెలుసా..?" 5. మూడ్ స్వింగ్‌లకు ఎదురయ్యే అవకాశం: కాఫీ మానేసిన కొద్ది రోజులు మూడ్ స్వింగ్‌లు రావచ్చు. ఇది కాఫీకి అలవాటు పడిన శరీరం ఆ అలవాటు విడిచిపెట్టే ప్రక్రియలో ఉండటం వల్ల జరుగుతుంది. కాఫీ మానేసినప్పుడు శరీరం సహజంగా అలసట అనుభూతి చెందుతుంది. ఇది శరీరం కాఫీ లేకుండా సహజ స్థాయిలో ఎడ్జస్ట్ అవుతున్న సూచన. కొద్ది రోజుల్లో ఇది సాధారణ స్థితికి వస్తుంది. కాఫీ మానేయడం వల్ల మొదట్లో కొన్ని ప్రతికూలతలు ఉండవచ్చు కానీ, దీర్ఘకాలంలో శరీరానికి ఆరోగ్యకరమైన మార్పులు కనిపిస్తాయి. కాఫీని మానేయాలని అనుకునే వారు దీనిని శ్రద్ధగా, స్థిరంగా ప్లాన్ చేసుకోవడం ఉత్తమం

# పొద్దుతిరుగుడు గింజల్లో దాగున్న ఆరోగ్య రహస్యాలు!

మనకు ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే వాటిల్లో పొద్దుతిరుగుడు గింజలకు ఒక మంచి స్థానం ఉంది. పొద్దు తిరుగుడు గింజల్లో క్యాలరీలు, ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, మినరల్స్, ఆరోగ్యకరమైన కొవ్వు, పిండి పదార్థాలు, ఫైబర్ ఉంటాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ ఈ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేస్తుంది. శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల వచ్చే నష్టాలనుండి మన శరీరాన్ని కాపాడుతుంది. పొద్దు తిరుగుడు గింజలతో గుండె ఆరోగ్యం పొద్దుతిరుగుడు విత్తనాలలో బి విటమిన్ సమృద్ధిగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలలో థయామిన్, రిబోఫ్లావీన్, నియాసిన్ ఉంటాయి. ఇవి మన శరీరాన్ని అనేక విధాలుగా రక్షిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలు ముఖ్యంగా మన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తనాళాలలో ఉండే చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి మన గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో పొద్దుతిరుగుడు గింజలు కీలక భూమిక పోషిస్తాయి. "హబీనిబన్త్రతినివ ఎతిబిజీఎతిని: సన్‌షైన్ విటమిన్ గురించి మీకు తెలుసా..? ఎప్పుడు, ఎలా లభిస్తుందంటే.." పొద్దు తిరుగుడు గింజలతో యవ్వనంగా పొద్దుతిరుగుడు గింజల్లో విటమిన్ ఈ పుష్కలంగా ఉండడం వల్ల ఇది మన శరీరంలో కోల్పోతున్న కొలాజిన్ ఉత్పత్తికి దోహదం చేసి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పొద్దుతిరుగుడు గింజలను నిత్యం తీసుకుంటే చర్మం నిగారింపు సంతరించుకుంటుంది. పొద్దుతిరుగుడు గింజల్లో ఉండే ప్రోటీన్, ఫైబర్ కారణంగా మన కడుపు నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. ఇది మనను అతిగా తినడం నుండి నివారిస్తుంది. ఫలితంగా మనం ఆరోగ్యకరంగా బరువు తగ్గే అవకాశం కలుగుతుంది. పొద్దు తిరుగుడు గింజలతో ఎముకల ధృడత్వం పొద్దుతిరుగుడు గింజలలో ఉండే విటమిన్ ఈ తోపాటు, యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా మన కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది మనల్ని ఒత్తిడి నుంచి కాపాడుతుంది. పొద్దుతిరుగుడు గింజల్లో మెగ్నీషియం, కాల్షియం, మరియు కాపర్ పుష్కలంగా ఉండడం వల్ల ఇది ఎముకల



బలాన్ని పెంచుతుంది. ఎముకలు దృఢంగా ఉండేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థకు, డయాబెటిస్ కంట్రోల్ కు బెస్ట్ ఫుడ్ పొద్దు తిరుగుడు గింజల్లో ఉండే ఒమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ కారణంగా మన మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ఇది మన బ్రెయిన్ ఫంక్షన్ కు ఎంతగానో దోహదం చేస్తుంది. పొద్దుతిరుగుడు గింజల్లో ఉండే డైటరీ ఫైబర్ కారణంగా మన జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. మన జీర్ణ వ్యవస్థకు ఇది ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఇవి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. "పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?" పొద్దు తిరుగుడు గింజలతో ఈ సమస్యలకు చెక్ పొద్దుతిరుగుడు గింజలలో ఉండే పోషకాలు పురుషుల పునరుత్పత్తి ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఇక మహిళలలో కూడా మూడ్ స్వింగ్స్, రుతుక్రమ సమస్యలను తగ్గించడంలో దోహదం చేస్తాయి. పొద్దుతిరుగుడు గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్రీ రాడికల్స్ మనల్ని క్యాన్సర్ నుండి కాపాడతాయి. మన జుట్టు ఆరోగ్యాన్ని కూడా పొద్దు తిరుగుడు గింజలు మెరుగుపరుస్తాయి. అయితే పొద్దుతిరుగుడు గింజలను ఎక్కువ మోతాదులో తినడం మంచిది కాదు. దీనివల్ల అనేక ఇబ్బందులు రావచ్చు.

# సన్‌షైన్ విటమిన్ గురించి మీకు తెలుసా..? ఎప్పుడు, ఎలా లభిస్తుందంటే..

శరీర ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో విటమిన్లు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. రోగనిరోధక శక్తిని అందించడంతో పాటు శరీర పనితీరుకు మద్దతిస్తాయి. మనకు పలు రకాల విటమిన్లు అందుబాటులో ఉన్నాయి. కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా విటమిన్లను శరీరంలోకి పంపిచవచ్చు. అయితే విటమిన్ ఆ ఇతర వాటికి కొంత భిన్నంగా ఉంటుంది. విటమిన్ ఆ ని సన్‌షైన్ విటమిన్ గా కూడా పిలుస్తారు. శక్తివంతమైన ఎముకలు, రోగనిరోధక వ్యవస్థ మద్దతుతో పాటు శరీర సమగ్ర ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకంగా వ్యవహరిస్తుంది. ఈ ముఖ్యమైన పోషక పదార్థం కాల్షియం మరియు ఫాస్పరస్‌ను శరీరం గ్రహించడంలో సహాయపడుతుంది. ఇవి ఎముకల ఆరోగ్యం మరియు కండరాల పనితీరు కోసం అత్యంత అవసరమైనవి. "చలి




పెరుగుతోంది.. చర్మాన్ని పొడిబారకుండా రక్షించుకోండిలా!" సూర్యకాంతి విటమిన్ ఆకి సహజ మూలం. శరీరానికి సూర్యరశ్మికి తగిలినప్పుడు చర్మం ద్వారా విటమిన్ ఆ ఉత్పత్తి అవుతుంది. చర్మం రకం మరియు భౌగోళిక ప్రదేశం ఆధారంగా వారానికి కొన్ని సార్లు 10–30 నిమిషాల పాటు శరీరం సూర్యకాంతిని సంగ్రహించే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు. విటమిన్ ఆ తగినంత స్థాయిలో ఉంటేనే ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే రోగ నిరోధక వ్యవస్థను కూడా పూర్తిగా పనిచేయగలుగుతుంది. అయితే ఎప్పుడు పడితే అప్పుడు ఎండలో నిలబడటం వల్ల ఉపయోగం ఉండదు సరికదా చర్మం అనారోగ్యం పాలవుతుంది. ఉదయం లేదా సాయంత్రం వేళ జుఎ కిరణాల ప్రభావం తక్కువగా ఉన్న సమయం మంచిదిగా భావించవచ్చు. ఉదయం 8 లోపు లేదా సాయంత్రం 4 తర్వాత సూర్య కాంతి శరీరానికి తగిలేలా ఎండలో గడపవచ్చు. దీంతో దాన్ని శరీరం గ్రహించి విటమిన్ ఆని తయారు చేసుకుంటుంది. అలా తయారు చేసుకున్న విటమిన్‌ను పలు అవసరాలకు ఉపయోగించుకుంటుంది. రేణూదేశాయ్ చేసిన మంచిపని.! పవన్ కళ్యాణ్ కు మరాఠీ నేర్పిన మాజీ భార్య.! । రానివతినిటతిజీ ఎవశ్రీబీణబీ అంతేకాకుండా పలు ఆహార పదార్థాల్లో కూడా విటమిన్ ఆ సమృద్ధిగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సాల్మన్ మరియు ట్యూనా వంటి కొవ్వు కలిగిన చేపలు, కోడ్ లివర్ ఆయిల్‌లో ఈ విటమిన్ ఎక్కువగా ఉంటుంది. వీటితో పాటు పాలు, నారింజ రసం, మరియు సీరియల్స్ వంటి ఫోర్టిఫైడ్ ఆహారాలు కూడా విటమిన్ ఆను శరీరానికి అందిస్తాయి. ముఖ్యంగా తగినంత సూర్యరశ్మి లభించని వారికి ఇవి సహాయపడతాయి.

# ఖాళీ కడుపుతో ఈ ఒక్కజ్యూస్ తాగితే చాలు.. ఫ్యాట్ మొత్తం కరిగిపోవాల్సిందే!




గోధుమ గడ్డి జ్యూస్‌ను ఆరోగ్యానికి మేలునిచ్చే "సూపర్ ఫుడ్"గా భావిస్తారు. ఎందుకంటే ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ జ్యూస్ పలు పోషకాలతో నిండి ఉండటమే కాకుండా, శరీరాన్ని శక్తివంతంగా శుభ్రపరచే సహజ మార్గాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఖాళీ కడుపుతో గోధుమ గడ్డి జ్యూస్ తాగడం వల్ల ఆరోగ్యానికి అనేక లాభాలు కలుగుతాయి. 1. డీటాక్సిఫికేషన్‌లో సహాయపడుతుంది గోధుమ గడ్డి జ్యూస్ అద్భుతమైన డీటాక్సిఫైయింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది లివర్‌ను శుభ్రం చేయడంలో సహాయపడుతుంది, శరీరంలో నిల్వైన హానికరమైన టాక్సిన్లను తొలగిస్తుంది. దీని వలన శరీర శుద్ధి ప్రాసెస్ వేగవంతం అవుతుంది. గోధుమ గడ్డి జ్యూస్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది ప్రత్యేకంగా డయాబెటిక్ పేషంట్లకు మేలైన ఆహారంగా భావించబడుతుంది. "కాఫీ తాగడం మానేస్తున్నారా? ఒక్కసారిగా మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!" 2. రక్తం శుభ్రపరుస్తుంది గోధుమ గడ్డి జ్యూస్‌లో అధిక శాతం కలిగిన రక్తాన్ని శుభ్రం చేస్తుంది. ఇది రక్తంలో ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తుంది, అందువల్ల రక్త ప్రవాహం మెరుగవుతుంది. మానసిక ఉల్లాసాన్ని మెరుగుపరచడంలో మరియు ఆందోళన, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే పోషకాలు మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. 3. జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది ఈ జ్యూస్ ప్రోబయాటిక్స్ సమృద్ధిగా కలిగి ఉండి జీర్ణశక్తిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది పొట్టలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను పెంచి, ఆమ్లజనక సమస్యలు, గ్యాస్, మరియు కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. 4. రోగనిరోధక శక్తిని పెంచుతుంది గోధుమ గడ్డి జ్యూస్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంది. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తక్కువ చేసి, ఇన్ఫెక్షన్లకు ఎదుర్కొనే శక్తిని పెంచుతాయి. రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. "కాకరకాయతో కలిపి ఈ ఆహారాలు అస్సలు తినొద్దు.. ఎంత డేంజరంటే?" 5. చర్మ ఆరోగ్యం కోసం గోధుమ గడ్డి జ్యూస్‌లో ఉండే పౌష్టికాలు చర్మానికి ఆరోగ్యాన్ని అందిస్తాయి. ఇది చర్మం మెరిసిపోవడానికి సహాయపడుతుంది. పింపుల్స్, మచ్చలు, మరియు ఇతర చర్మ సమస్యలను తగ్గిస్తుంది. జుట్టు రాలడాన్ని నిరోధిస్తుంది. 6. బరువు తగ్గడంలో సహాయపడుతుంది గోధుమ గడ్డి జ్యూస్ బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఇది మెటబాలిజం వేగాన్ని పెంచుతుంది, శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది, అదే సమయంలో ఫ్యాట్‌ను తొలగిస్తుంది. గోధుమ గడ్డి జ్యూస్‌లో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది ఆకలిని తగ్గించి బరువు తగ్గడానికి సహాయపడుతుంది. తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఖాళీ కడుపుతో గోధుమ గడ్డి జ్యూస్ తాగడం వల్ల కొంతమందికి వికారం, వాంతులు వంటి అనారోగ్యాలు కలగవచ్చు. కనుక ప్రారంభంలో కొద్దిగా జ్యూస్ తీసుకోవాలి, ఒకేసారి అధిక పరిమాణం తీసుకోవడం మంచిది కాదు. శుద్ధమైన గోధుమ గడ్డి మాత్రమే ఉపయోగించాలి. గర్భిణీ మహిళలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డాక్టరు సలహా తీసుకోవాలి.

# చలి పెరుగుతోంది.. చర్మాన్ని పొడిబారకుండా రక్షించుకోండిలా!

నవంబర్ మాసం పూర్తయి డిసెంబర్ మాసం కూడా వస్తోంది. ఇక చలి ఇప్పటికే చంపేస్తుంది. ముందు ముందు డిసెంబర్, జనవరి నెలలలో విపరీతంగా చలి ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఇప్పటికే శీతాకాలం కారణంగా చర్మం పొడి బారటం ప్రధానంగా కనిపిస్తుంది. శీతాకాలంలో చర్మం పొడిబారకుండా ఉండేందుకు ఖచ్చితంగా తగిన జాగ్రత్తలను తీసుకోవాలి .మన వంటింటి చిట్కాలతోనే మన చర్మాన్ని కాపాడుకోవచ్చు. అవేమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చలికాలం చర్మ సంరక్షణా చిట్కాలు శీతాకాలంలో చర్మం పొడిబారి బారకుండా ఉండేందుకు కొబ్బరి నూనెను ఉపయోగించడం మంచిది. కొబ్బరి నూనె పొడిబారిన చర్మానికి కావలసిన తేమను అందించి చర్మం సాఫ్ట్ గా ఉండేలా చేస్తుంది. కొబ్బరి నూనెలో ఉండే ఫ్యాటీ యాసిడ్ చర్మానికి మెరుపును ఇస్తుంది. ఇక శీతాకాలంలో చర్మ సౌందర్యం కోసం, చర్మం తేమగా మృదువుగా ఉండడం కోసం పాలను ఉపయోగిస్తే మంచిది. పాలలో దూది నానబెట్టి ముఖంపైన అద్దితే చర్మం తాజాగా కనిపిస్తుంది. "శరీరంలో యూరిక్ యాసిడ్ పెంచే కూరగాయలు.. ఎక్కువ తిన్నారో..?" ఇంట్లో ఉండే వీటితో చర్మానికి నిగారింపు ఇక శీతాకాలంలో చర్మం పొడిబారి పగిలిపోయి అసహ్యంగా కనిపించకుండా తేనెను అప్లై చేయడం కూడా ఎంతో మంచిది. పొడిబారిన చర్మంలో తేమదనాన్ని సంతరించుకునేలా తేనె బాగా పనిచేస్తుంది. తేనెను ఒక పల్చని పొరలా చర్మంపై అప్లై చేయడం వల్ల మన చర్మం సున్నితత్వాన్ని, నిగారింపును సొంతం చేసుకుంటుంది. శీతాకాలంలో చర్మం తేమ కోసం ఇలా చెయ్యండి ఇక శీతాకాలంలో చర్మాన్ని కాపాడుకునేందుకు కీరదోస చాలా బాగా పనిచేస్తుంది. కీరదోస చర్మాన్ని చల్లగా ఉంచడమే కాకుండా, చర్మం లో తేమని పెంచి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. చాలామంది శీతాకాలంలో చల్లగా ఉండడం వల్ల ఎక్కువగా నీరు తాగరు. దీనివల్ల శరీరం డి హైడ్రేడ్ అయ్యి చర్మం పొడి బారుతుంది. చర్మాన్ని తేమగా ఉంచడానికి ప్రతిరోజు తగినంత నీటిని తప్పనిసరిగా తాగాలి. 5 5 అలోవెరా జెల్, పెట్రోలియం జెల్లీలతో చర్మం నిగారింపు ఇక శీతాకాలంలో పొడి చర్మం వల్ల కలిగే ఇబ్బందుల నుండి అలోవెరా జెల్ ఉపశమనాన్ని ఇస్తుంది. అలోవెరా జెల్ చర్మాన్ని సహజంగా తేమతో ఉంచి పొడిబారడం నుండి కాపాడుతుంది. శీతాకాలంలో పెట్రోలియం జెల్లీ కూడా చర్మం పొడిబారకుండా రక్షణ నిస్తుంది. ఇక శీతాకాలంలో చర్మం పొడిబారకుండా నిగారింపును సొంతం చేసుకోవాలంటే పైన పేర్కొన్న చిట్కాలను ట్రై చేసి చూడండి.






# 'పవన్ సినిమాలకే ఎందుకలా?.. డిప్యూటీ సాబ్ ది స్పష్టమైన వైఖరి'

తెలుగు రాష్ట్రాల్లో థియేటర్స్ బంద్ అంటూ ప్రకటన.. కొద్ది రోజుల్లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు రిలీజ్.. ఈ రెండు అంశాలపై ఇటీవల ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పందించిన విషయం తెలిసిందే. పవన్ మూవీ రిలీజ్ కు ముందే ఎందుకు ప్రకటన వచ్చిందో దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడు ఆ విషయంపై మరోసారి మాట్లాడారు. పవన్ కళ్యాణ్ గారు నటించిన హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ కు ముందు థియేటర్స్ బంద్ అనే ప్రకటన ఎందుకు బయటకు వచ్చిందని మరోసారి క్వశ్చన్ చేశారు. పవన్ సినిమాల రిలీజ్ సమయంలో కొందరు కావాలనే వివాదాలు క్రియేట్ చేస్తున్నారని ఆరోపించారు. పవన్ ది స్పష్టమైన వైఖరన్నారు. థియేటర్స్ బంద్ అనే విషయం ముందే తెలిసినా ఫిల్మ్ ఛాంబర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఛాంబర్ ముందు స్పందించి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. ఎవరితో చర్చించి థియేటర్ల బంద్ కు పిలుపునిచ్చారో తెలుసుకోవాలని హోంశాఖ కార్యదర్శిని తాను విచారణ చేయమని కోరానని వెల్లడించారు. అంతేగాని.. అరెస్ట్ చేయమని ఆదేశించలేదని స్పష్టం చేశారు. కొందరు అసలు సినిమా కూడా రిలీజ్ అవ్వకుండానే ఫ్లాప్ అంటూ పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని మండిపడ్డారు. సినిమాల విషయంలో తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని కూడా అన్నారు. బాధ్యత ఉన్న ప్రజా ప్రతినిధిగా సినిమా మ్యాటర్ లో అలా మాట్లాడటం చాలా తప్పు అని ఆయన చెప్పారు.



అదే సమయంలో ఏపీ ప్రభుత్వాన్ని కలవాల్సిందని నిర్మాత అల్లు అరవింద్ ఇప్పుడు చెప్పడం హర్షణీయమని అన్నారు. అయితే సినీ పెద్దలు ఏపీ ప్రభుత్వాన్ని కలుస్తారా లేదా అనేది వాళ్ల ఇష్టమని, వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని చెప్పారు. కానీ తమను కలవలేదని ఏ రోజు కూడా తెలుగు సినిమా నిర్మాతల్ని ఇబ్బంది పెట్టలేదని, అలా జరగదని చెప్పారు. కాగా, సినిమా టికెట్ల రేట్లకు సంబంధించిన శాశ్వత విధానాన్ని ఏపీ ప్రభుత్వం రూపొందించబోతుందని వెల్లడించారు. ప్రతిసారీ ఎవరో ఒకరు టికెట్ రేట్లు పెంచమని వస్తున్నారని, తాము ఓకే చేస్తున్నామని, అది తెలిసిన విషయమేనని అన్నారు. కానీ ఎవరో ఒకరు కోర్టుల్లో పిల్ వేస్తున్నారు. అధికారులు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని చెప్పారు. అందుకే కొత్త విధానం రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.



# సవాళ్ల మధ్య కళావతి ప్రయాణం!

కీర్తి సురేష్ అలియాస్ కళావతి జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ఇప్పుడు తెలుగు, హిందీ, తమిళ్ అంటూ మూడు భాషల్లోనూ సినిమాలు చేస్తోంది. అదనంగా బాలీవుడ్ లో వెబ్ సిరీస్ ల్లో కూడా నటిస్తోంది. కెరీర్ ఆరంభంలో విధించుకున్న నియమ నిబంధలను పక్కనబెట్టి పని చేస్తోంది. గ్లామర్ కం రొమాంటిక్ పాత్రలకు సైతం సై అంటోంది. ఇండస్ట్రీ తన నుంచి ఏ కోరుకుంటుందో వంద శాతం అదే ఇవ్వడానికి తన వంతు ప్రయత్నం చేస్తోంది. మిడ్ నైట్ 50 మందికి చుక్కలు చూపించిన థియేటర్ వివాహం తర్వాత ఎన్నో మార్పులు చేసింది. భర్త నుంచి అన్నిరకాలుగా మద్దతు లభిస్తోంది. దీంతో కీర్తి కెరీర్ లో మరింతగా ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి అన్ని రకాలు ప్రయత్నాలు చేస్తోంది. రేయింబవళ్లు షూటింగ్ ల్లో పాల్గొంటుంది. హైదరాబాద్ టూ ముంబై, చెన్నై అంటూ పరుగులు తీస్తోంది. అవసరమైతే రెండు షిఫ్టులు పనిచేస్తోంది. తాజాగా ఈ ప్రయాణాన్ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఒకేసారి మూడు భాషల్లో పనిచేయడం అన్నది ఎంతో సవాల్ తో కూడుకున్న పనిగా పేర్కొంది. అయినా నచ్చిన పనని మనస్ఫూర్తిగా స్వీకరించి పని చేస్తున్నట్లు తెలిపింది. ఇలా పనిచేయడం వల్ల నటనా ఫరిదిని విస్తరించినట్లు అవుతుందంది. కెరీర్ లో సవాళు తనకు కొత్త కాదని...ఆరంభంలోనే ఎన్నో ఛాలెంజిగ్ రోల్స్ పోషించినట్లు గుర్తు చేసుకుంది. ఇప్పటికే టాలీవుడ్...కోలీవుడ్ లో ఫేమస్ అయిన నేపథ్యంలో బాలీవుడ్ సినిమాలపై మరింత ఏకాగ్రతతో పని చేస్తోంది. కొత్త అవకాశాలు వెతికి పట్టుకుంటుంది. 'అక్క' అనే వెబ్ సిరీస్ లో నటిస్తోంది. ఇందులో బోల్డ్ బ్యూటీ రాధికా ఆప్టేతో పోటీ పడి మరీ నటిస్తోంది. హిందీలో ఇటీవలే మరో చిత్రానికి ఓకే చెప్పింది. తమిళ్ లో 'రివాల్వర్ రీటా' లో నటిస్తోంది. తెలుగులో మరో రెండు కొత్త చిత్రాలకు గ్రీన్ సిగ్నెల్ ఇచ్చింది.




# ఇప్పుడా లోటు కూడా తీరింది

రాజేంద్ర ప్రసాద్.. ఆయన తన కెరీర్లో ఎన్నో మంచి మంచి సినిమాలు చేశారు. మంచి సినిమాలు చేయడమే కాదు, ఆయన చేసిన ఎన్నో సినిమాలు, అందులోని పాటలు ఆడియన్స్ మనసులో చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఇంకా చెప్పాలంటే ఆయన చేసిన సినిమాల్లోని పాత్రలు నిజజీవితంలో ప్రతీ ఒక్కరికీ ఏదొక సందర్భంలో ఎదురువుతూనే ఉంటాయి. ఈ విషయాన్ని రీసెంట్ గా షష్టిపూర్తి ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో రాజేంద్రప్రసాద్ స్వయంగా వెల్లడించారు. ఇండస్ట్రీలో ఎవరికీ రాని అదృష్టం తనకొచ్చిందని అన్నారు. నిజజీవితంలో తన వయసు అరవై ఏళ్లు దాటాయని, ఈ ఏజ్ లో ఎక్కడొచ్చి తన పిల్లలు షష్టిపూర్తి అంటారేమో అని తప్పించుకుంటూ తిరిగానని, కానీ ఈ సినిమాలో అది తప్పలేదని, సినిమాలో షష్టిపూర్తి తనదేనని చెప్పారు. తన కెరీర్లో చేసిన సినిమాల్లో అన్ని రకాల పాటలున్నాయని, అన్ని పెళ్లిళ్లలో తన పెళ్లి పుస్తకం సినిమాలోని పాటే వినిపిస్తుందని, ఆ నలుగురు రిలీజైనప్పటి నుంచి చావు సమయంలో కూడా తన పాట వినిపించడం మొదలైందని, షష్టిపూర్తి టైమ్ లో నా పాట లేదని చాలా మంది అనేవాళ్లని, కానీ ఇప్పుడు ఆ లోటు కూడా తీరిందని, తన కెరీర్లో షష్టిపూర్తి సాంగ్ కూడా వచ్చిందని, ఇలాంటి స్పెషల్ సాంగ్ ను ఇళయరాజా చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు రాజేంద్రప్రసాద్ చెప్పారు. మమితా-కయాదు మధ్యలో కేతిక తన్నుకుపోయిందా? ఇక షష్టిపూర్తి సినిమా విషయానికొస్తే రాజేంద్ర ప్రసాద్, అర్చన కీలక పాత్రల్లో రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరోహీరోయిన్లుగా నటించిన సినిమా షష్టిపూర్తి. మే 30న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ తాజాగా విజయవాడలో ట్రైలర్ ను రిలీజ్ చేసింది. మనసును కాకుండా మనిషి అలవాటల్ను ప్రేమించే నువ్వు మార్పు గురించి మాట్లాడకు అని రాజేంద్రప్రసాద్ చెప్పిన ఎమోషనల్ డైలాగ్ ట్రైలర్ లోని ఎమోషన్ ను బాగా హైలైట్ అయ్యేలా చేసింది.



# రాజాసాబ్... ప్రభాస్‌కే ఎందుకు ఇలా జరుగుతుంది?

'బాహుబలి', 'సాహో', 'రాధేశ్యామ్' సినిమాల కోసం చాలా ఏళ్లు సమయం కేటాయించిన ప్రభాస్ తదుపరి సినిమాలను చాలా స్పీడ్‌గా చేయాలని అనుకున్నాడు. అందుకోసం బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు కమిట్ అయ్యాడు. ఏడాదికి రెండు, వీలుంటే మూడు సినిమాలను విడుదల చేయాలని ఆశ పడ్డాడు. అభిమానులతో చాలా సార్లు ఏడాదికి రెండు మూడు సినిమాలు చేస్తాను అంటూ హామీ ఇచ్చిన విషయం తెల్సిందే. కానీ దర్శకులు అందుకు సహకరించాలని అన్నాడు. అన్నట్లుగానే ఆయనకు దర్శకుల నుంచి సహకారం అందడం లేదు. రాజాసాబ్ సినిమా గత ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉన్నా ఇప్పటి వరకు విడుదల కాలేదు. 'రాజాసాబ్' సినిమాను ఏప్రిల్‌లో కచ్చితంగా విడుదల చేస్తామని మేకర్స్ బలంగా చెబుతూ వచ్చారు. కానీ సినిమా షూటింగ్‌తో పాటు, వీఎఫ్ఎక్స్ వర్క్ కూడా పూర్తి కాలేదు. దాంతో విడుదల వాయిదా వేయాల్సి వచ్చింది. ఏప్రిల్‌లో మిస్ అయినా సమ్మర్ చివరి వరకు సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందని అంతా ఆశించారు. కానీ ఈ ఏడాది చివరికి సినిమాను వాయిదా వేశారనే వార్తలు వస్తున్నాయి. సినీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం 2025 డిసెంబర్‌కి సినిమాను విడుదల చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. సినిమాకు ఆర్థిక ఇబ్బందులు అంటూ పుకార్లు షికార్లు చేశాయి. కానీ సినిమా యొక్క వీఎఫ్ఎక్స్ వర్క్ పూర్తి కానందున సినిమా వాయిదా పడ్డట్లు తెలుస్తోంది. ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడానికి చాలా సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ లోపు ప్రభాస్ నటిస్తున్న మరో సినిమా ఫౌజీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. సీతారామం దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఫౌజీ సినిమాను స్పీడ్‌గా షూటింగ్ చేస్తున్నారు. అన్ని అనుకున్నట్లుగా జరిగితే సినిమా ఇదే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. రాజాసాబ్ సినిమా మాత్రం 2025 డిసెంబర్‌లో కూడా వచ్చే వరకు అనుమానమే అంటూ కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సినిమాకు ఉన్న బజ్‌ను కాపాడుకుంటూ అనుకున్న సమయంకు విడుదల చేసి ఉంటే కచ్చితంగా రాజాసాబ్ సినిమా ఫలితం మరో రేంజ్‌లో ఉండేది అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్. పాపం ప్రభాస్ ఏడాదికి రెండు మూడు సినిమాలు చేయాలని ఎంతగా ప్రయత్నాలు చేసినా, ప్రేక్షకుల ముందుకు ఏడాదికి రెండు మూడు సినిమాలను తీసుకు రావాలని భావించినా కూడా సాధ్యం కావడం లేదు. ఇతర హీరోలు మెల్లగా సినిమాలు చేస్తూ ఏడాదికి ఒకటి లేదా రెండేళ్లకు ఒకటి సినిమాను చేస్తున్నారు. కానీ ప్రభాస్ మాత్రం ఒకే సారి రెండు మూడు సినిమాలు చేస్తున్నా కూడా ఏదో ఒక సమస్య కారణంగా ఆలస్యం అవుతోంది. సలార్ 2, కల్కి 2 సినిమాలు ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు. రాజాసాబ్ సినిమాతో పాటు ఫౌజీ సినిమా ఈ ఏడాదిలో వస్తుందని అభిమానులు ఎదురు చూస్తున్నారు. కానీ అది సాధ్యం అయ్యేలా కనిపించడం లేదు. దాంతో ప్రభాస్‌కే ఎందుకు ఇలా జరుగుతుందని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**